స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 323 • హైదరాబాద్ 15-12-62 శనివారం • 4 పేజీలు 7 నయాపైసలు

శాస్త్రీయపు బాలుని దేశభక్తి

హైదరాబాద్, డిసెం 14: చైనా దురాక్రమణముంచి దేశాన్ని రక్షించడానికి పదేళ్ళ శాస్త్రీయపు బాలుడు యథాశక్తి తోడ్పడిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది. పదేళ్ళ వయస్సుగల సగేశ్ బాలేరావుకు దీపావళి బాణా సంచాలన్నీ అతని తల్లిదండ్రులు, 70 రూపాయలు ఇచ్చారు. ఆ పిల్లవాడు మొత్తాన్ని ప్రధానమంత్రి జాతీయరక్షణనిధికి పంపాడు. ఈ బాలుని త్యాగానికి ముగ్ధులై ప్రధానమంత్రి అంతరంగిక కార్యదర్శి ఆ బాలునికి ప్రశంసిస్తూ వ్రాసిన లేఖలో "మాతృభూమి పట్ల ప్రేమాభిమానాలను వ్యక్తంచేసే నీ త్యాగనిరతిని ప్రధానమంత్రి ఎంతో కొనియాడారు. దీపావళి బాణా సంచాకొచ్చిన మొత్తాన్ని రక్షణ నిధి కిస్తానని నీలో కలిగిన మహదాశయం చాల కొనియాడదగిందని తెలిపారు.

నప్లిమెంటరీ డిమాండ్లుకు ఆమోదం

హైదరాబాద్, డిసెం 14: చర్చ పరిశీలనకై కేంద్ర ప్రభుత్వం నకు గమైన శాసనాన్ని చేయనున్నదని నేడు రాష్ట్ర శాసనసభలో నప్లిమెంటరీ డిమాండ్ల పై చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మనరాష్ట్రంలో చర్మపరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వం ఒక సలహా కమిటీని ఏర్పరచిందని వీరు తెల్పారు. ఆర్థిక మంత్రి సమాధానం తర్వాత సభ రు. 8.31 కోట్ల మేరకు నప్లిమెంటరీ డిమాండు పద్దుల ఆమోదించింది. 1958-59 సంవత్సరంలో జరిగిన అధికవ్యయపు పద్దులు రు. 3.23 కోట్లు గూడా ఆమోదించబడినవి. నప్లిమెంటరీ డిమాండ్ల పై ప్రతిపక్షసభ్యులు తెల్పిన కోతకీర్మానాలు ఓటుకు పెట్టగా వీగిపోయినవి.

శీఘ్రగతిన వ్యవసాయఉత్పత్తుల హెచ్చింపునకుప్రభుత్వం శ్రద్ధ

మూడవప్రణాళికలోవ్యవసాయపథకాలకుకోతఉండదు

తెలంగాణా గ్రామాలకు ఇతోధికంగా విద్యుచ్ఛక్తిసరఫరా

కొత్తవిస్తరణ పథకాల మంజూరు

హైదరాబాదు, డిసెం 14

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు, తెలంగాణాలో విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకు సంబంధించిన దిగువ పథకాలను ఆమోదించి వాటి అంచనా వ్యయాలకు ధనం మంజూరు చేసింది:-

ఆదిలాబాదుజిల్లా కొత్తూరు, వెంకటరావుపేట గ్రామాలలో 2 పారిశ్రామిక, 19 వ్యావసాయిక సర్వీసులకూ, 108 ఇండ్లకూ, 93 వీధి దీపాలకు రూ. 1,01,800ల అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

హైదరాబాదు, మెదక్ జిల్లాలలో తొర్రమామిడి ఇంకా రెండు ఇతర గ్రామాలలో రూ. 2, 39, 800 ల అంచనా వ్యయంతో 7 పారిశ్రామిక, 48 వ్యావసాయిక సర్వీసులకూ, 125 గృహాలకు, 33 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

కరీంనగరం జిల్లా గూడూరు, అంబాల గ్రామాలలో ఒక పారిశ్రామిక, 78 వ్యావసాయిక సర్వీసులకూ, 60 ఇండ్లకూ, 18 వీధిదీపాలకు రూ. 1,68,620ల అంచనావ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

ఖమ్మంజిల్లా ఎడవల్లి మిర్జాపాలెం గ్రామాలలో రూ. 1,43,650ల అంచనా వ్యయంతో 3 పారిశ్రామిక, 34 వ్యావసాయిక సర్వీసులకూ, 120 ఇండ్లకూ, 33 వీధిదీపాలకూ విద్యుచ్ఛక్తి సరఫరా.

ఖమ్మంలో ఒక పారిశ్రామిక సర్వీసుకూ, ఖమ్మంతాలూకా తల్లంపాడు గ్రామంలో 3 పారిశ్రామిక, 42 వ్యావసాయిక సర్వీసులకూ, 50 ఇండ్లకూ, 46 వీధి దీపాలకూ, ఒక హెచ్.టి. కవెక్షనుకూ రూ.1,98, 800ల అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

ఖమ్మం తాలూకా తిరుమలాయపాలెం ఇంకా అయిదు ఇతర గ్రామాలలో రూ. 6,88,100ల అంచనా వ్యయంతో ఏడు పారిశ్రామిక, 185 వ్యావసాయిక సర్వీసులకు, 287 ఇండ్లకు 124 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

ఖమ్మం, మధిర తాలూకాలలోని వైరా ఇంకా నాలుగు ఇతర గ్రామాలలో 18 పారిశ్రామిక, 67 వ్యావసాయికసర్వీసులకు, 298 ఇండ్లకు 139 వీధిదీపాలకు రు. 4, 43, 550ల అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

మహబూబ్‌నగరం జిల్లా నిడుగుర్తి, ఊటుకూరు గ్రామాలలో రు. 2,08, 690ల అంచనా ఖర్చుతో 7 పారిశ్రామికసర్వీసులకు, 17 వ్యావసాయిక సర్వీసులకు, 288 గృహాలకు, 40 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

మెదక్ జిల్లా దెరుకుపల్లి ఇంకా 8 ఇతరగ్రామాలలో 20 పారిశ్రామిక 166 వ్యవసాయిక సర్వీసులకు, 590 ఇండ్లకు, 185 వీధిదీపాలకు రూ.7,68, 900ల అంచనావ్యయంతోవిద్యుచ్ఛక్తి సరఫరా.

నల్గొండజిల్లా తిప్పర్తి లో మూ ఇంకాఆలుగు ఇతరగ్రామాలలోనూ, రు.5,61,420ల అంచనా వ్యయంతో 5 పారిశ్రామిక సర్వీసులకు. 160 వ్యావసాయిక సర్వీసులకు, 280 గృహాలకు, 100 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

(చివరి పేజీ చూడుడు)

ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ స్పష్టీకరణ

కలకత్తా, డిసెంబర్ 14

వ్యవసాయం మరియు దాని అనుబంధ పరిశ్రమలకై మూడవప్రణాళికలో కేటాయించిన మొత్తాల తగ్గించే ప్రశ్నే లేదని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి ఎస్. కె. పాటిల్ నేడు తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయం దాని అనుబంధ పరిశ్రమలకు సంబంధించిన పథకాల అమలు జరుపగలదని ఐతే అత్యవసర పరిస్థితి దృష్ట్యా కొన్ని స్వల్ప సర్దుబాట్లు అవసరమైతే కావచ్చని వీరన్నారు.

ఇక్కడ ఆహార ధాన్యాల వ్యాపారస్తులు, మిల్లర్‌ల సమావేశములో మాట్లాడుతూ వ్యవసాయ రంగములో శీఘ్రగతిన అభివృద్ధిసాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎందుకనగా దీని ప్రాతిపదికపైనే దేశఆర్థికసుస్థిరత ఆధారపడి ఉంటుందని వీరు అన్నారు. చైనా దురాక్రమణ మనంఅన్నిరంగాలలో బలముగాఉండాలని జాగ్రత్తగా ఉండాలని సిరూపించిందని పాటిల్ చెప్పారు.

శ్రీ పాటిల్ ఇంకా యిలా తెలిపారు:

పారిశ్రామికంగా కాగా అభివృద్ధి చెందిన యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, జపాన్ లాంటి దేశాలలో వ్యవసాయము గరిష్ఠస్థాయిలో అభివృద్ధిపరచబడింది. వ్యవసాయం అన్ని పరిశ్రమలకు ప్రాతిపదికవంటిది. బ్రిటన్‌లో ఎకరానికి మూడు ముప్పావు టన్నుల పంట పండితే మనదేశములో ఎకరానికి ఫలసాయం అరటన్ను మాత్రమే. దీనినిబట్టి మనం సాధించాల్సిన అభివృద్ధి యేమిటో స్పష్టమవుతున్నది. మనం ఎరువులు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, పద్ధతుల ద్వారా ఎక్కువ ఉత్పత్తిని సాధించవలెను. రైతులకు వారిశ్రమకు తగినట్టు ప్రతి ఫలాన్ని లభించవలేందుకు వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గూడా సరసమయిన స్థాయిలో ఉండాలి. వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి వాణిజ్య పంటల ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని అధికంగా సంపాదించాలి. ఇప్పుడు వాణిజ్య పంటల ఎగుమతులే మూడింట రెండువంతుల విదేశీమారకద్రవ్యాన్ని ఆర్జిస్తున్నాయి.

మైసూర్ గవర్నర్ శ్రీ అయ్యంగారు రాజవడయార్ ఈ నెల 18 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతక ప్రసంగాన్ని చేశారు. మైసూర్ గవర్నర్ మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ నగేశ్ వేదికపైన వెళ్ళుచుండటాన్ని ఈ చిత్రంలో చూడవచ్చును.

పాక్ మంత్రివర్గంలో మార్పులు

రావల్పిండి, డిసెం 14

పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ తన మంత్రివర్గంలో కొన్ని మార్పుల ప్రకటించారు. ప్రస్తుతము ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఉన్న మహ్మద్ షోయిబ్ ఇప్పుడు ఆర్థికమంత్రిగా నియమింపబడినారు. అదేవిధంగా పశ్చిమ పాకిస్తాన్ న్యాయమంత్రి షేర్ ఖుర్షీద్ అహ్మద్ కేంద్ర న్యాయమంత్రిగా నియమింపబడినారు. ఆరోగ్య పౌరసంక్షేమమంత్రిగా రాణా అబ్దుల్ హమీద్ నియమింపబడినారు.

అమెరికాకు ఖద్దరు వస్త్రాల ఎగుమతి

తొలిసారిగా రెండు సంస్థలతో ఒప్పందాలు

న్యూఢిల్లీ, డిసెం 14

తొలిసారిగా అమెరికాకు ఎక్కువగా నూలు ఖద్దరు, కొంత సిల్కు ఖద్దరు వస్త్రాల్ని ఎగుమతి చేయడానికిగాను రెండు పదేళ్ల కంట్రాక్టులు కుదుర్చుకోబడ్డాయి.

ఖాదీగ్రామ పరిశ్రమల కమీషన్ తరపున లోంబాయి పరిసర గ్రామపరిశ్రమల సంఘం వారు అమెరికాలోని రెండు సంస్థలతో యీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

ఒక ఒప్పందం ప్రకారం మూలు ఖద్దరు వస్త్రాలు 1963 నవంబరు నుండి 1968 అక్టోబరులోగా 4 నుండి 6 లక్షల మీటర్ల వరకూ అమెరికా సంస్థలు కొంటాయి. ప్రతియేడూ ఈ కొనుగడి ఎక్కువవుతూ ఉంటుంది. దీనివల్ల 1966-67 నాటికి 20-25 లక్షల మీటర్ల ఖద్దరువస్త్రం ఎగుమతికావాల్సి రాగలదు.

రెండో ఒప్పందము ప్రకారం అమెరికా సంస్థ ఒకటి సిల్కు ఖద్దర్ వస్త్రాలు కొంటుంది. మొదటి ఏడాది కాంట్రాక్టు 1963 జూన్ నుండి 1968 మేరకు అమల్లో ఉంటుంది. మొదట్లో 1-3 లక్షల మీటర్ల మధ్య ఈ కొనుగడి ఉంటుంది. క్రమముగా యీ కొనుగడి పెరిగి 5 వ సంవత్సరము తరువాత 2.25 కోట్లు ఉంటుంది

శీఘ్ర సమస్యపై అయూబ్ అభిప్రాయం

రావల్పిండి, డిసెం 14

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి పట్టిపైనే ఉత్తమప్రత్యామ్నాయ మార్గమని తానుభావిస్తున్నటులు పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడు తెలిపాడు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడు ఖుర్షీద్ ఇతనికి కలుసుకోగా పై అభిప్రాయాన్ని అయూబ్ ఖాన్ వెల్లడిచేశాడు.

పాక్పుతూ 1963-67 నాటికి 8-12 లక్షల మీటర్ల సిల్కు ఖద్దరు కొనుగడి ఉంటుంది.

ఈ ఒప్పందాల ప్రకారము మొదటి యేడాది యీ ఖద్దరు వస్త్రాలగుమతి విలువ 58 లక్షలుంటుంది. 5 వ సంవత్సరము తరువాత 2.25 కోట్లు ఉంటుంది

నిజామాబాద్ - అనంతపూర్ జిల్లాల్లో క్రొత్తగా పారిశ్రామిక క్షేత్రాలు

హైదరాబాదు, డిసెం 14

నిజామాబాద్ జిల్లా కిసాన్ నగర్ లోను, అనంతపూర్ జిల్లా సదలపల్లిలోను రెండుగ్రామీణ పారిశ్రామిక క్షేత్రాల్ని ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టింది.

నేడి అంశాన్ని రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలమంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య తెలిపారు. ఈవర్తమానార్థిక సంవత్సరంలోనే యీ పారిశ్రామిక క్షేత్రాలందు పరిశ్రమలు ప్రారంభింపబడుతాయని కూడా ఆయన అన్నారు.

భూమి తనఖాబ్యాంకులు

ఆంధ్రప్రదేశ్‌లో 118 భూమి తనఖాబ్యాంకులున్నాయనీ, 1961-62 లో అవి మొత్తం రు. 2,77.39. 582 లు ఋణంగా యిచ్చాయనీ మరో ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్రభూమి తనఖా బ్యాంకు వారు ఐదువేల పైబడిన ఋణాలపై ప్రస్తుతం ఉన్న 5 శాతం రేటుప్రకారం వాటామూలధనం వసూళ్లను ఎక్కువచేయాలని ఆలోచిస్తున్నారనీ ప్రయిమరి భూమి తనఖాబ్యాంకులకు ఋణాలు ఎక్కువగా ఇవ్వాలని కూడా తలపోస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు.

శ్రీ కాకుళం మున్సిపాల్టీ రికార్డులు

శ్రీ కాకుళం మున్సిపాల్టీ ఆస్తి పన్ను అపీళ్లు 250 వరకూ మున్సిపల్ ఆఫీసు రికార్డులనుండి మాయమైనట్లు శ్రీ కాకుళం మున్సిపల్ వైస్ చైర్మన్ తెలియజేశారని నేడు అసెంబ్లీలో మున్సిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ అలపాటి వెంకటరామ్య ప్రకటించారు అపీలుదార్లకు న్యాయంకలుగజేసేఉద్దేశంతో పోయిన రికార్డులకోసం వెతకడం జరుగుతున్నదనికూడా మంత్రి వెల్లడించారు

ఒకప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కొంతమంది మినహాయింపు ఉన్నవారుకాక మిగిలిన ప్రభుత్వఉద్యోగులందరూ 1964 ఫిబ్రవరి 20 నాటికిహిందీలేదా ఉర్దూ పరీక్షలు కొన్ని పాస్ కావాల్సి ఉందని తెలిపారు.

ప్రజాఋణంపై వడ్డీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సేకరించిన ప్రజాఋణంమీద 61-62 లో చెల్లించబడిన వడ్డీ 6.71 కోట్లు ఉన్నట్లు ఆర్థికమంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెల్లిడించారు.

నల్గొండజిల్లాలో 9 ప్రాథమికారోగ్య కేంద్రాలున్నాయనీ వాటిలో ఒక్కదానిలోమాత్రమే డాక్టరులేడనీ ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ చెప్పారు.

అన్ని దేవాలయాల ట్రస్టుబోర్డులలోను ప్రభుత్వ హరిజనుని నామినేట్ చేసేందుకు ఉత్తర్వులు పంపబడ్డాయని దేవాదాయశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి తెలిపారు.

నేపాలో చైనీయుల ఉపసంహరణ

న్యూఢిల్లీ, డిసెం 14

నేపా ప్రాంతంలో నివాలాంగు, మిచుకా, దిరాంగు జోంగులనుండి చైనా సైనిక దళాలు ఉపసంహరింపబడినటులు తెలుస్తున్నది.

కెమెంగ్ డివిజన్ ప్రధానకేంద్రం బోందిలాలోగూడా చైనీయులు కాన్పించడం లేదని సమాచార మందింది. బోందిలానుండి చైనీయులు వెళ్ళిపోయింది లేనిది ధృవీకరించుకోవడానికి సివిల్ సిబ్బందిని పంపబడినారని చైనీయులు ఖాళీచేసినచో అక్కడ పౌర పరిపాలన ఏర్పరచబడుతుందని విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి నేడు తెలిపారు.

నియాంగ్ డివిజన్‌లో మిచుకా, కెమెంగ్ డివిజన్‌లో దిరాంగ్‌జోంగ్‌లోహిత్ డివిజన్‌లో వాలాంగ్‌లలో చైనీయులు లేరని తెలుస్తున్నది. ఐతే ఈ సమాచారం ఇంకా పూర్తిగా ధృవపరచబడవలసిఉన్నది. బోందిలా సమీపంలో అరణ్యములందు చైనీయులు ఉన్నదీ లేనిదీ తెలియదు.

భారత కమ్యూనిస్టులకు చైనా మార్గదర్శిట

పరిస్థితుల్ని ప్రజలకు సవ్యతెప్పాల్సిందిగా తమ యూనిట్లకు రహస్య సర్క్యులర్

హైదరాబాద్, డిసెం 14

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం దేశంలోని పార్టీ యూనిట్లకు విడుదలచేసిన రహస్య సర్క్యులర్‌లో చైనా కమ్యూనిస్టు పార్టీ మార్క్సిజమ్, లెనినిజం పతాక ఛాయలలో ప్రపంచ అంతర్జాతీయ కార్మికవర్గం కొరకు అదర్శప్రాయముగా చేస్తున్నకృషి శ్లాఘించబడింది.

భారత శ్రామిక వర్గానికి, పార్టీకి చైనాకమ్యూనిస్టుపార్టీ అదర్శప్రాయమయిన ఒక మార్గము సూచించిందనీ వ్యవసాయదారుని మనకు ఒక ఉదాహరణగా పేర్కొనటం జరిగిందన్న విషయం సర్క్యులర్ లోని ముఖ్యాంశము.

ఈ సర్క్యులర్ యిక్కడ నుంచి వెలువడే ఒక ఆంగ్ల వారపత్రికలో ప్రచురించబడింది. సర్క్యులర్ లోని సారాంశమిది:

కొన్నిశక్తులు చైనాతో మనకు ఉన్న సంబంధాలను చెడగొట్టేందుకు ప్రయత్నించటమే కాక నేటి సమస్యపై పార్టీ వాయకుల ఆలోచనలకు తీవ్ర గందరగోళ పరిస్థితిని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పార్టీ కేంద్రకార్యవర్గం భావిస్తున్నది. ఈసమస్యపై కొందరు కామ్రేడ్లు వేర్వేరు ప్రకటనలు చేయుటవలన పార్టీలో భిన్నాభిప్రాయమున్నట్లు వ్యక్తమవుతున్నది.

వీరు వ్యక్తంచేసే భావాలకు కేంద్ర కార్యవర్గం విధానాన్ని వెల్లడిస్తున్నది మసారాష్ట్ర కమిటీలోని కొందరు సభ్యులు ఈసందర్భంలో అనుసరిస్తున్న వంధా కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకమయినది.

చైనా ప్రజలు అక్కడి శ్రామిక వర్గం చైనా ప్రభుత్వానికి యిస్తున్న మద్దతును చైనా కమ్యూనిస్టు పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీకి యీ దేశ శ్రామికవర్గానికి ఒక మార్గంగా సూచిస్తున్నది. ఈ యదార్థ విషయాన్ని మన మెన్నడూ మరువజాలము. మార్క్సిజం, లెనినిజం పతాకచ్ఛాయలకు అతీతముగా ప్రపంచ అంతర్జాతీయ శ్రామిక వర్గం అభివృద్ధిధ్యేయంగా పెట్టుకొని చైనా కమ్యూనిస్టుపార్టీ తానుచేస్తున్నకృషిని మనకు ఒక ఉదాహరణగా సూచిస్తున్నది. మనము అచంచలమైన ధనికవర్గాన్ని పడగొట్టేందుకు చైనా దృక్పథాన్ని గతంలోనే అనుసరించాము. మనము నాతోఉన్న సన్నిహిత సంబంధాలను కాపాడుకునేందుకు కృషి చేసి తద్వారా అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రభావం మన ప్రజాతీవికపై పడకుండా ఉండేందుకు ప్రయత్నించాలి.

నేటి పరిస్థితులలో దేశంలోని శ్రామిక వర్గంద్వారా జరిగే ఉద్యమాలను అంతిమవరచటానికి అభివృద్ధి నిరోధకులు తమదృష్టిని కేంద్రీకరించటము జరుగుతుంది. అభివృద్ధి నిరోధకులద్వారా వచ్చే యీనష్టాలు యెదుర్కొనుటకు కామ్రేడ్ సంసిద్ధులైవుండటమే కాక యిదేసమయంలో మనము కత్తిలేని జాతీయవాదులమన్న అభిప్రాయం ప్రజలలో యేర్పడుటకు కృషిచేయాలన్న సూచనచేయబడినది

నేటి పరిస్థితిపై పార్టీ తీసుకొన్న నిర్ణయాన్ని ప్రచారంచేయుటకై పార్టీలోని సభ్యులంతా సభలు జరపాలని సర్క్యులర్ లో సలహా యివ్వబడినది.

(ఎ. ఎస్. ఎస్.)

శ్రీ దత్తాదేశముఖ్ విడుదల

పూనా, డిసెం 14

లాల్ నిషాన్ పార్టీ నాయకుడు శ్రీ దత్తాదేశముఖ్‌ను నిన్నసాయంత్రము ఎరవాడ జైలు నుండి విడుదల చేశారు.

గవర్నరు శ్రీ ఎస్. ఎం. శ్రీనగేశ్ డిసెంబరు 18 న బయలుదేరి కర్నూలు, అనంతపూర్ జిల్లాల పర్యటనకు వెళ్ళి 25 కు తిరిగి వస్తారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్

1963 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

ప్రకటన

ఎగ్జిబిషన్ జరిగే 40 రోజులూ ఎగ్జిబిషన్ ఆవరణలో శాకాహార, మాంసాహార, ఫలహారశాలలు, తలాకిఘర్, ఐస్ క్రీం-కోల్డ్ డ్రింక్ బూత్‌లు, పాన్ దుకాణాలు, కేకరీలు. మిఠాయి దుకాణాలు, సుగర్ కాండీ, చెరుకు పానకం, పాల అమ్మకం బూత్‌లు, పండ్లరసాలు అమ్మేదుకాణాలకై స్థలాలు ఎగ్జిబిషన్ ఆఫీసువద్ద వేలంపాట పాడబడుతాయి. దరఖాస్తులకు ఆఖరుతేదీ 1963 డిసెంబరు 15 సాయంత్రం 5 గంటలు.

పనులు	స్థలం	డిపాజిట్ ధనం	వేలం తేదీ	
1.	తలాకిఘర్ నం. 1, 2	రు. 1000	16-12-62	సా॥ 4-30
2.	ఇతర తలాకిఘర్‌లు	,, 150	,,	4-40
3.	శాకాహార హోటళ్ళు	,, 1500	,,	4-30
4.	మాంసాహార హోటళ్ళు	,, 1500	17-12-62	5-00
5.	మిఠాయి దుకాణాలు	,, 500	,,	5-00
6.	ఐస్ క్రీం-కోల్డ్ డ్రింక్ బూత్‌లు	,, 200	18-12-62	5-00
7.	పాన్ దుకాణాలు	,, 50	19-12-62	5-00
8.	కేకరీలు	,, 150	,,	5-00
9.	సుగర్ కాండీ	,, 200	20-12-62	5-00
10.	చెరకు పానకం:			
	(ఎ) యంత్రంతో నడిపేది	,, 800	,,	5.00
	(బి) చేతితో నడిపేది	,, 50	,,	5-00
11.	మిల్క్ బూత్	,, 100	,,	5.00
12.	పండ్లరసం స్టాల్	,, 100	,,	5.00

(1) ఎగ్జిబిషన్ ఆఫీసులో వేలం ప్రారంభమయ్యే సమయానికి కనీసం రెండు గంటలు ముందుగానైనా డిపాజిట్ ధనం చెల్లించాలి.

(2) హెచ్చు పాట పాడినవారు పూర్తి ధనాన్ని అప్పటికప్పుడే చెల్లించాలి. లేనిచో స్థలాలు తిరిగి వేలంవేయబడుతాయి. ఈసారి వేలంలో ఏదైనా నష్టం ఎగ్జిబిషన్ సొసైటీకి వచ్చినట్లయితే ఆ నష్టానికి మొదట పాట పాడి దక్కించుకున్నవారే బాధ్యులవుతారు.

షరతులు-నిబంధనలు ఎగ్జిబిషన్ ఆఫీసునుండి పొందవచ్చును.

పాల్గొనండి, రోజూ రు. 500 జాతీయ రక్షణ నిధికి సమర్పించు కృషికి తోడ్పడండి.

ఫోన్ : 4558 గౌరవ కార్యదర్శి (Ex-63-4)

టెక్సమో మోటారు మరియు పంపులు

(కోయంబత్తూరు)



స్వల్పధర- ఫలితం ఎక్కువ- చిరకాల సేవ

ఏజంట్స్:- **ఆర్. బి. రావు**

15-7-521, బేగంబజార్, హైదరాబాద్- (A. P.)

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయము

సుల్తాన్ బజార్, హైదరాబాద్

అవసరమహాజనసభ

నోటీసు

ది 31-12-62 సాయంత్రం గం॥ 6-30 లకు నిలయ భవనమున, నిలయ అవసరమహాజన సభ, ఎన్నికల నియమావళి చర్చించుటకై జరుగును. సభ్యులందరు సకాలమునకు విచ్చేయ ప్రార్థన.

ఇట్లు

కార్యనిర్వాహక వర్గము తరుపున

పోతుకూచి సాంబశివరావు

తేది 29-11-62 కార్యదర్శి

గమనిక: కార్యనిర్వాహక వర్గము తయారుచేసిన నియమావళి ప్రతిని ఇందుతో జతపరచనైనది.

కొత్త రిక్రూట్లకు శ్రీమతి ఇందిరాగాంధి తేనీటి విందు

ఎర్రకోటవద్దగల రిక్రూటింగు కేంద్రంలో

న్యూఢిల్లీ, డిసెం 14

ఎర్రకోటవద్దగల ఆర్మీ రిక్రూటింగు కేంద్రానికి నిన్న సాయంత్రము శ్రీమతి ఇందిరాగాంధి వెళ్ళి అక్కడ కొంత సేపుండి కొత్తగా రిక్రూటైన వారికి టీ, బిస్కత్తులు వడ్డించిపెట్టారు.

ఆలిండియా కాంగ్రెసు కమిటీ మహిళా విభాగమువారు యీ ఆర్మీ రిక్రూటింగ్ కేంద్రంవద్ద ఉచిత ఫలహార శాల నిర్వహిస్తున్నారు. శ్రీమతి ఇందిరాగాంధి అక్కడి మహిళలను ఉద్దేశిస్తూ సైనికులకు ఉన్నిదుస్తులు కట్టి పంపించి సాయపడాల్సిపడిగా కోరారు. అధిక సంఖ్యలో మహిళలు నర్సింగ్ శిక్షణ పొందాలని కూడా ఆమె కోరారు.

పరిశోధనారంగంలో ఉత్తమ కృషి

భట్నగర్ బహుమతిని విస్తృత పరచడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెం 14

వైజ్ఞానిక పరిశోధనలలో ఉన్నత ప్రమాణాలందుకొన్నవారికి బహుళ రిత్యా శాంతిస్వరూప్ భట్నగర్ బహుమతి మొత్తాన్ని పెంచి నాలుగు బహుమతులుగా విభజించడానికి వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనామండలి నిర్ణయించింది. ఇప్పటివరకే ఒకబహుమతి క్రింద రూ 10000లు ఇస్తున్నారు. ఇక ముందు నాలుగుబహుమతులు ఒక్కొక్కటి 10,000 చొప్పున యివ్వడానికి యిప్పుడు నిశ్చయించారు. భౌతిక, రసాయనిక, శారీరక, వైద్యశాస్త్రాలు లేక ఇంజనీరింగుశాస్త్రాలలో ఉత్తమ పరిశోధనలు జరిపిన వారికి ఆ బహుమతులు లభించగలవు. వైద్యశాస్త్రం, ఇంజనీరింగ్ పరిశోధకుల వయస్సు ఈ బహుమతులు పొందడానికి లోగడ 45 సంవత్సరాల లోపు వుండాలన్న నిబంధన వున్నది. ఇప్పుడు ఆ వయఃపరిమితి 55వత్సరాలకూ పెంచడానికి నిర్ణయించారు. ఈ బహుమతుల పథకము అమండలి చైర్మెన్ డాక్టర్ యస్. యస్. భట్నగర్ పేరిట 1957 లో ప్రారంభించారు. పరిశోధనారంగంలో లోగడ 5వత్సరాలలో జరిపిన ఉత్తమపరిశోధనలకు ఈ బహుమతులు యిస్తారు.

గౌహతీ యూనివర్సిటీ విద్యార్థులకు విద్యా సౌకర్యం

ఉస్మానియాలో కల్పించబడుతుందని డా॥ డి.ఎస్. రెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెం 14

వైజ్ఞానిక దురాక్రమణ చర్యల కారణముగా మూసివేయబడ్డ గౌహతీవిశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులకు అక్కడి సిలబస్ కమగుణ్యంగానూ లేక ఉస్మానియా యూనివర్సిటీ సిలబస్ సమన్వయించిగాని విద్యా వ్యాసంగము పూర్తి చేసుకొనుటకు యిక్కడ వీలు కల్పించబడిందని ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డా॥ డి. ఎస్. రెడ్డి నిన్న యిక్కడ జరిగిన ఉస్మానియా స్నాతకోత్సవంలో వెల్లడించారు. గౌహతీ యూనివర్సిటీ తిరిగి తెరవకపోతే యీ సూచనను తాము పాటించగలమని గౌహతీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ తెలియ చేశారని ఆయన చెప్పారు.

వేలం అమ్మకం

కాచిగూడ మోతిమార్కెట్ క్రాస్ రోడ్‌లో 7 (ఏడు) డబుల్ మడ్గీలు మరియు 2 (రెండు) పెద్ద ఇండ్లు నెం. 8-1-178 నుండి 188 వరకు అన్ని సౌకర్యములు గలిగి వెలకు రు. 600/- కిరాయ సులభముగా వచ్చునట్టిదానిని 16-12-62 ఆదివారం ఉ॥ 10-0 గం. తుది వేలంలో అమ్మబడును.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్
ఇసామియాబజార్
హైదరాబాద్-(ఆం.ప్ర)

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం

శుభకృత్ సం॥ మార్గశిర ఆ॥ చవితి ఉ 10-42 పుష్యమి ఉ 9-19 రా వ 10-48 మొ: 12-27 వరకు

సర్దార్ పటేల్-పాట్టి శ్రీరాములు గార్ల వర్ధంతి

(శాలివాహన శకము: 24-9-1884)
16-12-1962 శనివారము

"విను మర్హుండగు నన
ర్హుం, డన ఘా పిష్ణు
స్తుతి క్రియం దవమున
ధర్మ నిరూఢి నివి
మనంబున, ఘన పరి
బోధం బుం గూర్చుం
గావున నధిపా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

15 డిశంబరు 1962

శనివారము

స్నాతకోత్సవము

—(0)—

ఉస్మానియా విశ్వవిద్యాలయము ముప్పదియవ స్నాతకోత్సవమును జరుపుకొన్నది. ఇది మిక్కిలి ముదావహమైన విషయము. ముప్పది సంవత్సరాల చరిత్రను పూర్తి చేసుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయము క్రొత్త త్రోవలలో అడుగు పెట్టుచున్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయపు ముప్పదియవ స్నాతకోత్సవానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలదని చెప్పవచ్చును; ఇందుకు రెండు కారణాలు కనుపించుచున్నవి. ఒకటి దేశములోని నేటి అవాంతర, అత్యవసర పరిస్థితి. ఈక్లిష్ట పరిస్థితిలో జాతీయ జీవనములో విశ్వవిద్యాలయాల, విద్యార్థుల పాత్ర యెట్టిదో విశదము కావలసియున్నది; మొన్న జరిగిన ఉస్మానియా స్నాతకోత్సవములో యీ విషయముపై తగిన వెలుగు ప్రసరించినదని చెప్పవచ్చును. ఇక రెండవ కారణము యీమారు స్నాతకోపన్యాసము యిచ్చిన గౌరవనీయునికి సంబంధించినది; శ్రీ జయచామరాజఒడయర్ గారు భౌతిక విషయకముగానే కాక, విజ్ఞానాత్మకముగాను అత్యంత సంపన్నులు. అంతేగాక దేశభక్తి శ్రీ ఒడయర్ గారికి వెన్నతో పెట్టినట్టిది. నేటి జాతీయ పరిస్థితికి తగిన ఉత్తమ సందేశాన్ని, ఉత్తేజకరమైన ప్రబోధాన్ని శ్రీ జయచామరాజ ఒడయర్ గారు తమ స్నాతకోపన్యాసములో అందించినారు. విశ్వవిద్యాలయము నుండి పట్టభద్రులై వెళ్ళిపోవుచున్న విద్యార్థులతో పాటు విశ్వవిద్యాలయ ప్రాంగణములో అడుగు పెట్టుచున్న విద్యార్థులును మననము చేయతగిన చక్కని స్నాతకోపన్యాసాన్ని శ్రీ ఒడయర్ గారు వెలువరించినారు.

శ్రీ జయచామరాజ ఒడయర్ గారు తమ స్నాతకోపన్యాసములో ఇంగ్లీషు భాషను గురించి చెప్పిన రెండు విషయాలు విద్యాధికులు విశేషించి విద్యావేత్తలు జాగ్రత్తగా గమనించ దగినవి. విశ్వవిద్యాలయాలలో బోధనా భాషగా నున్న ఇంగ్లీషును తొందరపడి తొలగించరాదని, ప్రాంతీయ భాషలు సమగ్రముగా అభివృద్ధి చెందవలసి యున్నదని వారు ఉద్ఘాటించినారు. ఒకవేళ ఇంగ్లీషును తొలగించి నప్పటికిని భారత దేశములోని విశ్వవిద్యాలయాలన్నిటిలోను ఒకే బోధనాభాష ఉండవలసిన అవసరాన్ని శ్రీ జయచామరాజ్ నొక్కి చెప్పినారు. ఇంతకు ముందుమేము పదేపదే యివే అభిప్రాయాలను ఇంగ్లీషు విషయమున వెల్లడించియున్నాము. విజ్ఞాన శాస్త్రము, సాంకేతిక శాస్త్రములలో పాశ్చాత్యులు అమోఘమైన ప్రగతిని సాధించుచున్నారు; యీ రంగములో పాశ్చాత్యులతో మనము పోటీ పడవలసిన అవసరమున్నదని విద్యార్థులకు శ్రీ ఒడయర్ ఉద్బోధించినారు. విద్యారంగములో ఉన్నత ప్రమాణాల అవశ్యకతను గూడ స్నాతకోపన్యాసము స్పష్టపరచినది. విద్యావిషయములో ఉన్నత ప్రమాణాలతోపాటు క్రమశిక్షణ, శరీర ఆరోగ్యము గూడ విద్యార్థికి అత్యవసరమైనవని తమ స్నాతకోపన్యాసములో శ్రీ జయచామరాజ్ గారు వివరించినారు. నేటి అత్యవసర పరిస్థితిలో ప్రతి వొకరికిని దేశము కొరకు తమ సేవలను అందించే అవకాశమున్నదనియు, మన ప్రియతమ నాయకుడు శ్రీ జవహర్లాల్ నాయకత్వమున భారత ప్రజలు విజయము సాధించగలరనియు, దృఢమైన విశ్వాసాన్ని శ్రీ ఒడయర్ తమ స్నాతకోపన్యాసములో ప్రకటించినారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయము ముప్పదియవ స్నాతకోత్సవము సందర్భమున రెండువేలయెనిమిదినూర్ల ముప్పదియెనిమిది మంది విద్యార్థులకు పట్టప్రదానము జరిగినది; ఇందులో 664 గురు విద్యార్థినులు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ సదాశివరెడ్డిగారు వార్షిక నివేదికలో తెలిపిన విషయాలు మిక్కిలి ప్రోత్సాహకరముగా నున్నవి. దేశములోని అత్యవసర పరిస్థితి కారణముగ విద్యాస్థాయి పడిపోకుండా జాగ్రత్త పడవలెనని శ్రీ సదాశివరెడ్డిగారు తెలిపినారు; యిది చాల ముఖ్యమైన విషయము. ఉపాధ్యక్షుల వారి నివేదిక వలన మనవిశ్వవిద్యాలయములో డిగ్రీ తరగతులయందు పరీక్షా ఫలితాలు మిక్కిలి అసంతృప్తికరముగా నున్నవని అవగతమగుచున్నది. ఇది మిక్కిలి విచారకరమైన సంగతి. డిగ్రీతరగతుల విద్యాప్రమాణాలను పరీక్షాఫలితాలను గూర్చి విశ్వవిద్యాలయము తగినశ్రద్ధను కనబరచవలసి యున్నది. నూతన విద్యా సంవత్సరములో మరికొన్ని కొత్త విభాగాలు ప్రారంభము కానున్నవని వార్షిక నివేదికలో ఉపాధ్యక్షులు తెలిపినారు. ప్రతిసంవత్సరము యేదో ఒక కొత్త విభాగముతో ఉస్మానియా విశ్వవిద్యాలయము శరవేగముగ అభివృద్ధి పొందుచుండుట ప్రశంసనీయమైన విషయము. ఇందుకు శ్రీ సదాశివరెడ్డిగారి ఉత్సాహము, శక్తి సామర్థ్యాలు కారణమని చెప్పవచ్చును. ఈ సందర్భమున ఉపాధ్యక్షులకు మా హృదయపూర్వక అభినందనలు. అవాంతరపరిస్థితికారణముగా మూసివేసిన గౌహతి విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉస్మానియా అధ్యయన అవకాశాలు కలిగించామని ఉపాధ్యక్షులు ప్రకటించిన నిర్ణయమును మేము ప్రత్యేకముగా ప్రశంసించుచున్నాము.

చైనా దీర్ఘకాల యుద్ధ నిర్వహణ వ్యూహం

మేజర్ జనరల్ సోమ్‌దత్

వ్యూహం అంటే యుద్ధములో సైనిక బలాలను పోరాటానికి అనువైన పద్ధతిలో నియోగించటమని సూత్రములో అర్థము చెప్పవచ్చును. చైనీయుల యుద్ధత క్రాన్ని గూర్చిన ఈ వ్యాసంగము వారి సైనిక బలాల వినియోగ పద్ధతులను గురించిన వారి వ్యూహము కొంతవరకు అశాస్త్రీయంగా వున్నట్లు గమనించటానికి గల కారణాలను గ్రహించటానికే ఉద్దేశించబడివుంది.

చైనావారి చర్యలు ముఖ్యంగా వెదురు తెరవెనుక నిర్వహించబడే కార్యకలాపాలు మనలో చాలామందికి నిగూఢమైనవిగా తోచవచ్చును. అయితే చైనావారు మటుకు వాటిని అలా భావించరు

గెరిల్లా యుద్ధప్రక్రియ నుండి ఆవిర్భవించిందే చైనా యుద్ధ తంత్రం

చైనా యుద్ధతంత్రము కొంగ్ కల వరపాటు కలిగించటానికి రెండు కారణాలున్నాయి.

మొదటిది, అధునాతన పద్ధతులలో రూపొందించబడిన సైన్యము మనకు తెలిసివున్న పద్ధతుల ప్రకారమే యుద్ధము నిర్వహిస్తుందనిభావించటం సహజముగా జరుగుతుంది. అయితే ఈ పద్ధతులు సంప్రదాయానికి వ్యతిరేకముగా వుంటే అవి అసందర్భమైనవిగా కనిపిస్తాయి.

రెండవ కారణమేమంటే, వారి సాంప్రదాయసిద్ధ యుద్ధ నిర్వహణ సిద్ధాంతాలు, గెరిల్లా యుద్ధ పద్ధతుల నుంచి జనితమైనవని, మనం నిర్ణయించడము జరుగుతుంది. వారి నాయకులు, ముఖ్యముగా వృద్ధనాయకులు పాత పద్ధతులనే అంటిపెట్టుక వుంటారు.

జన నష్టానికి లెక్కజేయని చైనీయులు

స్పష్టముగా కనిపించే రెండు వ్యత్యాసాలేవంటే, జననష్టానికి లెక్కజేయక పోవటము పెద్ద పెట్టున దండయాత్రి జరపటము.

చైనా సేనలేర్పరుకున్న పాఠాలన్నీ మావోత్సేటుంగ్ శ్రీ చరణాలవద్దనే గ్రహించడము జరిగింది. కాబట్టి, దీర్ఘకాల యుద్ధనిర్వహణ అంటే ఆయన భావమేమిటో పరిశీలిద్దాము.

యుద్ధ తంత్రాన్ని ఆయన మూడు దశలలోకి విభజించాడు. చైనా సేన యుద్ధతంత్రిమంతా ఈ భావానికే అంటిపెట్టుకొని వున్నది.

తొలిదశలో సైన్యాలు, ఆయుధాలకొరత మూలముగాగాని, సంఖ్యాబలము తక్కువటమువలనగాని, తిరోగమించి పోవటానికి సిద్ధమౌతాయి. ఇది ఆత్మగతము, స్వీయభద్రత కోసము జరిపేపని. ఇతరభాగాలలో పోరాటం సాగించటానికే ఇలా చేయబడుతుంది.

దెబ్బకొట్టి తరుగెత్తి తెచ్చే పద్ధతొకటుంది. ఇష్టమైతే వారు దీన్నికూడా అనుసరించవచ్చు. అన్నికాలాలలోను, అన్ని వాతావరణాలలోను, అన్ని ప్రాంతాలలోను శత్రువును వేధించుకు తింటుంకూడా ఒకటుంది. అయితే ఒక చోట నిలబడి యుద్ధము చేయటము జరగకూడదు. బాగా బలముగావున్నప్పుడు మాత్రమే దండయాత్రి జరపాలి. అయితే ముఖ్య యుద్ధసూత్రాలను అకస్మాత్తుగా దండయాత్రి జరపడము, సైనిక చాలకశక్తి కలిగి వుండటము, శత్రువుపైబడి కొట్టటం అన్న పద్ధతులను, తప్పక పాటించాలి.

దీర్ఘకాల యుద్ధ పద్ధతి

శత్రుసైన్యాలు ఎక్కువ భూభాగముపై విస్తరించి దీర్ఘ రచాణా సౌకర్యాలపై ఆధారపడి వున్నప్పుడు రెండవదశ ప్రారంభము కావాలి. ఈ దశలో గెరిల్లా చర్యలను అధికము చేయాలి. నష్టాలు సంభవిస్తే అది అంత లెక్కలోని విషయం కాదు. ఈ స్థితిలోనే గెరిల్లాలు రెగ్యులర్ సైనికులుగా తయారు కావాలి.

అయితే ఒక్కొక్కదశ ఎంతకాలములో పూర్తి కావాలనే నిబంధనేమీ లేదు. పని పూర్తి కావటమే ముఖ్యం.

చైనావారి ప్రియమైనవన్నీ, అవి సైనిక సంబంధమైనప్పటికీ లేక ఇతర చర్యలయినప్పటికీ. ఈ దీర్ఘకాల యుద్ధ సూత్రాన్ని అంటిపెట్టుకునే, దీన్ని ఆధారము చేసుకున్నవే అయి వుంటాయి. యుద్ధము చేయటమన్నది జీవిక విధానముగా రూపొందేంతవరకు సంవత్సరాల తరబడి వారు యుద్ధము చేయటానికి తయారయి వున్నారు.

దొంగచాటుగా శత్రుసేనలో కలిసే ఉపాయం

గెరిల్లాలను సహాయంగా వుంచుకొని, రెగ్యులర్ సైన్యం పెద్దపెట్టున శత్రువుపై బడడము, దండయాత్రి జరపటము ఆఖరి దశలో వస్తుంది. అంటే, గెరిల్లా చర్యలతోడు యుద్ధాలుకూడా జరుగుతుంటాయి. అకస్మాత్తుగా పైనబడటము, సైనిక చాలకశక్తి, చలనశక్తి, దండయాత్రి జరపటము, అన్న సూత్రాలను పాటిస్తూ భూప్రాంతము ఎట్టిదైనా, వాతావరణము ఎలావున్నా, జననష్టము ఎంత జరిగినా లెక్కజేయక, యుద్ధం నిర్వహించబడుతుంది.

దొంగచాటుగా శత్రుసేనలో కలిసిపోయే పద్ధతులను నేర్పటానికే శిక్షణ కాలములో ఎక్కువ ప్రాధాన్యమివ్వబడుతుంది. ఎక్కువ దూరం, వీలైతే స్వప్రాంతాన్ని విడిచి యితర చోట్ల కదన విన్యాసాన్ని నిర్వహించడము, దండయాత్రి నిర్వహణ, మొదలైనవి ఆ శిక్షణలో ప్రధానాంశాలలో వున్నాయి. సైనికులమతండోపతండాలుగా యుద్ధ రంగంలోకి నింపివేయడు శత్రువులు విపరీతసారి పోగలరు. మావోత్సేటుంగ్ బోధనలకు గుర్తుంచుకొని గమనిస్తే, చైనా రెగ్యులర్ సైనికుల యుద్ధతంత్రము సులభంగా సుబోధము కాగలదు.

(ఆకాశవాణి వార్తా ప్రసారశాఖ సౌజన్యముతో)

ఇండియాకు కానుకలు

సిడ్నీ నగర మేయర్ విజ్ఞప్తి

సిడ్నీ, డిసెం 14

సిడ్నీ మేయర్ అల్డర్‌మన్ హెచ్. యస్. జెన్‌సెన్ ఒకవిజ్ఞప్తి చేస్తూ చైనాతో పోరాడుతున్న ఇండియాకు కానుకలు పంపాల్సిందిగా కోరాడు.

తోటి కామన్వెల్తు రాజ్యం ఇబ్బందులలో ఉన్న యీ తరుణములో సిడ్నీ పౌరులు తగు తోడ్పాటు నివ్వగలరని ఆశిస్తున్నానని ఆయన తెలిపాడు.

ఆస్ట్రేలియాలోని ఇండియన్ హైగ్ వారు ఒక విజ్ఞప్తి చేయాల్సిందిగా సిడ్నీ మేయర్‌ను కోరారు. ఉన్నిదుస్తులు, మందులు భారతదేశానికి కానుకలుగా ఇవ్వదలిచినవారు సిడ్నీలోని కౌన్సిల్‌కు అందజేయవచ్చు.

హుస్సేన్‌సాగర్ పవర్ హౌస్

కార్మికుల విరాళాలు

హైదరాబాద్, డిసెం 14

హుస్సేన్‌సాగర్ పవర్ హౌస్ కార్మికులు అదనపు పని గంటలకై తమకు రావలసి ఉన్న రూ. 901లను జాతీయ రక్షణ నిధికి సమర్పించారు. ప్రతినెలా కూడా ఇలా రక్షణనిధికి విరాళాలివ్వడానికి వారు వాగ్దానము చేశారు.

పంచాయతీరద్దు

హైద్రాబాద్, డిసెం 14

పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి తాలూకాలోని కళ్ళచెరువు పంచాయితీని 1962 డిసెంబరు 15 వ తేదీ నుండి రద్దు చేసి, 1963 జూన్ 15 వ తేదీన పునర్నిర్మాణంచేయాలని పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టరు ఆదేశించారు.

వాలాంగ్‌లో యుద్ధఖైదీల అప్పగింత

దర్రాంగ్ జాంగ్‌లో అప్పగించవలసి ఉన్న 80 మందిని గురించి సమాచారం తెలియడం లేదు

తేజ్‌పూర్, డిసెం 14

నేఫాలోని లోహిత్ డివిజన్‌కు చెందిన వాలాంగ్ ప్రాంతములో నిన్న 26 గురు భారత యుద్ధఖైదీలను చైనా అధికారులు భారత రెడ్‌క్రాస్ బృందానికి అప్పగించారు

ఈ 26 గురిలో ఒకరు అధికారి మిగిలిన వారంతా సైనికులు. వారిని జోర్హాట్‌కు విమానాలలో చేర్చారు.

నేడు మరో 52మంది భారతయుద్ధఖైదీలను వాలాంగ్‌లోనే చైనావారు భారత రెడ్‌క్రాస్‌కు అప్పగించనున్నారు.

దర్రాంగ్ జాంగ్‌లో 8 మంది ఖైదీలను ఒక భారత సైనికుని శవాన్ని స్వాధీనము చేసుకోడానికి వెళ్ళిన భారత రెడ్‌క్రాస్ దళంనుండి ఏమీ సమాచారమేరాలేదు. వారసలు అప్పగించిన యుద్ధఖైదీల్ని తీసుకొని రాత్రికి బోందిలాలో ఆగి నేడు తేజ్‌పూర్ చేరాల్సి ఉన్నారు. పెకింగ్ నుండి జరిగిన రేడియో ప్రసారంలో దర్రాంగ్ జాంగ్‌లో 8 మంది భారత యుద్ధఖైదీల్ని అప్పగించినట్లే తెలుపబడింది. ఈ అప్పగింత ఉదయము 11-30లకే జరిగిందని భారత రెడ్‌క్రాస్ తరపున శ్రీఖంధారీ సంతశాలు చేశాడని కూడా పెకింగు రేడియో తెలిపింది.

కేంద్రమంత్రిపదవికన్న స్వగ్రామానికి వెళ్ళిపోతాను

శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావన

హైదరాబాదు, డిసెం 14

తాను ఢిల్లీలో పదవిస్వీకరించేకన్న అధికారం మామకొని స్వగ్రామానికి వెళుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న శాసనమండలిలో ప్రస్తావించారు.

చైనా దురాక్రమణ నిరసన తీర్మానంపై శాసన మండలి చర్చ సందర్భముగా ఒక సభ్యుడు శ్రీ సంజీవరెడ్డి కేంద్రములో రక్షణ మంత్రిగా నియమింపబడవలసినవారన్నారు. దానిని ప్రస్తావించి తన జవాబు ప్రసంగంలో శ్రీ సంజీవరెడ్డి "నేను ఢిల్లీలో మంత్రి పదవికి సరిపోతానని కోను" అన్నారు. తాను మంచి రాజనీతి ధురంధరుణ్ణి కానని అనుకుంటూనే తాను కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే స్వభావం కలవాడిని కావడంవల్ల తన రిమార్కులు కేవైనా ఇతరులను పార్టీవారిని కష్టపెట్టవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ముందు చైనాతో సమస్య తేలాలి

ఆతర్వాతనే కాశ్మీర్ పరిష్కార విషయం పరిశీలించాల్సి ఉంటుందని శ్రీ నెహ్రూ

లండన్, సెప్టెంబర్ 14

చైనాతోసరిహద్దువివాదము సమసిపోనిదే కాశ్మీర్ సమస్యపై పాకిస్థాన్‌తో పరిష్కారంసాధ్యం కాదని తాను భావిస్తున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అన్నారు.

ఇండియా - పాకిస్థాన్ మధ్య కాశ్మీర్ సమస్యపై డిసెంబరు 26 న రావల్పిండిలో చర్చలు ప్రారంభం కానున్నాయి.

చైనాతో ఇండియా జేస్తున్న సరిహద్దు పోరాటం దృష్ట్యా కాశ్మీర్ లోయ ప్రాంతములో పద్దుబాట్లంటూ ఏమీ ఉండవనే మాట నిజమేనా అని ఇంటర్వ్యూలో ప్రశ్న వేయగా శ్రీ నెహ్రూ లేదని అనుకుంటున్నానన్నారు. కాశ్మీర్ సరిపష్కారం గూర్చి ఆలోచించే ముందు చైనాతో యుద్ధ సమస్య ముగిసిపోవాలని శ్రీ నెహ్రూ తెలిపారు.

కాశ్మీర్ చర్చలు ప్రయోజనకరం కాగలవనుకుంటున్నారా అన్నప్రశ్నకు శ్రీ నెహ్రూ ప్రయత్నమైనా ఫలిస్తుందనే ప్రారంభించాలనీ అది చాలా కష్టమైన విషయమేనని అన్నారు.

సరిహద్దు యుద్ధం విషయములో ఇండియా ఎట్లా పాకిస్థాన్ వైఖరికి ఇండియా యెడల ప్రభావితం చెందింది ఇంత అవ్యవధిగా చైనాతో పాకిస్థాన్ ఎలా స్నేహం కలుపుకున్నదా ఆశ్చర్యపోయాను అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇంతకు పూర్వమే అయూబ్ ఖాన్ ఇంటర్వ్యూకూడా ప్రసారంచేయబడింది

ఇండియాకు పాశ్చాత్య రాజ్యాల ఆయుధసహాయాన్ని గురించి అయూబ్ ఖాన్‌ను ప్రశ్నించగా యీ ఆయుధ సహాయంద్వారా పాశ్చాత్య రాజ్యాలు పాకిస్థాన్‌కు వెన్నుపోటుపొడిచాయని పాకిస్థాన్ ప్రజలు భావిస్తున్నారనీ పాకిస్థాన్‌పట్ల ఇండియా దమన దృష్టినీ గత 15 సంవత్సరాల చరిత్రను పాశ్చాత్య దేశాలు సరిగా పరిశీలించలేదనీ అన్నాడు. పాశ్చాత్యరాజ్యాలు నమ్మకద్రోహం చేశాయనీ నిస్పృహకు గురి చేశాయనీ తాను భావిస్తున్నట్లు సర్వ నాశనం కాకుండా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నానని అయూబ్ ఖాన్ అన్నాడు.

ఉభయ పథకం

కటాంగా లీనీకరణకై తప్పక అనులు జరుపబడగలదట

న్యూయార్కు, డిసెం 14

కటాంగా లీనీకరణకై సంయుక్తరాజ్యాల సమితి కావిస్తున్న కృషిని వ్యతిరేకిస్తూ సమితి పేరులపై కూడా కటాంగా ప్రభుత్వము యుద్ధముచేసే పరిస్థితుల్లో జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని సమితి పేరులకు ఆదేశాలివ్వబడినట్లు సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ తెలిపాడు.

కాంగో సలహా మండలి సమావేశములో మాట్లాడుతూ ఉథాంట్ తన ఆగస్టు పథకము తప్పక అనుసరించబడుతుందన్నాడు.

శారద, వరాహా, కొల్లేటి వరదలు

విశాఖ పశ్చిమ గోదావరిజిల్లాలలో నష్టాలు, ప్రభుత్వసహాయాలగురించి రెవిన్యూమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 13

ఈ సంవత్సరము అక్టోబరు నెలలో శారద, వరాహనదులందు సంభవించిన వరదలకు విశాఖ పట్నంజిల్లా చింతపల్లి, పాడేరు తాలూకాలు మినహా మిగిలిన అన్ని తాలూకాలలో 557 గ్రామాలు నష్ట పోయినట్లు రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ నాకల రామచంద్రారెడ్డి తెలిపారు.

నేడు రాష్ట్రశాసనసభలో శూన్యవేళ నిన్న పశ్చాత్తాపడు శ్రీ పి. వి. రమణ ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఒక ప్రతిపాదన ప్రవేశపెట్టగా శ్రీ రామచంద్రారెడ్డి జవాబునిస్తూ యీ వరదలవల్ల జరిగిన నష్టము 2 కోట్లు ఉంటుందని అంచనా వేయబడిందన్నారు.

మొత్తము 64 వేల ఎకరాల పంట భూమి - 52 వేల ఎకరాల మాగాణి 12వేల మెట్ట - దెబ్బతిన్నదనీ 5215 ఎకరాల్లో ఇసుక మేటలు ఏర్పడ్డాయనీ 2650 మైనర్ ఇరిగేషన్ ఇరువులు 25 బావులు చెడిపోయాయనీ వేలాది ఇండ్లు దెబ్బతిన్నాయనికూడా మంత్రి వివరించారు.

తక్షణం 6 లక్షలు మంజూరు

సాధారణంగా మైనర్ ఇరిగేషన్ పనులను కేటాయించబడే మొత్తము కాక తక్షణ చర్యగా అదనపు ధనము 6 లక్షలు మంజూరు చేయబడిందనీ వరద బాధితుల కుటుంబాలకు సహాయానికై మరో లక్ష రూపాయలివ్వబడ్డాయనీ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

భూమిశిస్తు రెమిషన్ ఇవ్వాలనీ, ఋణాల వసూళ్ళు ఆపి వేయాలనీ జిల్లాకలెక్టరు కాపించిన సూచనలను ప్రభుత్వము పరిశీలిస్తున్నదని కూడా శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. ప్రభుత్వం ఉత్తరువులు ఏవో తెల్పేవంపే వంపే వరకు మాత్రం శిస్తు వసూళ్ళు, ఋణాలవసూళ్ళు నిలిపి వేయాల్సిందిగా కలెక్టరుకు ఆదేశాలివ్వబడ్డాయని తెలుపబడింది.

కొల్లేరుసరస్సుప్రాంతం

కొల్లేరు సరస్సు ప్రాంతములో వరద నష్టాలను గురించి తెలిపిన మరో ప్రతిపాదనకు జవాబిస్తూ శ్రీ రామచంద్రారెడ్డి ఆ ప్రాంతములో 1 లక్ష ఎకరాల వరకూ భూమి దెబ్బతిన్నదన్నారు. పూర్తి దర్యాప్తు జరిగితేనే గాని నికరముగా పంటభూమి ఎంత దెబ్బతిన్నదీ తెలియరాదన్నారు. ఈ వరదలకు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం తాలూకాల్లో 6500 గృహాలు దెబ్బతిన్నాయని కలెక్టర్ సూచన సమర్పించి ప్రభుత్వము దెబ్బతినిన గృహాల వారికి సహాయముగా లక్ష 95 వేల 240 రూపాయలు మంజూరు చేసిందని మంత్రి వివరించారు. కలెక్టరుమంజూరు ప్రతిపాదనలు అందిన విమ్మట ఇంకా అందజేయవలసిన సహాయాన్ని గురించి ప్రభుత్వము పరిశీలించగలదన్నారు.

యునైటెడ్ సోషలిస్టుపార్టీ ఏర్పాటు

పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణసింగు ఆశ్చర్యం

న్యూఢిల్లీ, డిసెం 14

ఉత్తర ప్రదేశ్ విధానసభలో పి. యస్. పి. సోషలిస్టుపార్టీలు కలిసి యునైటెడ్ సోషలిస్టుపార్టీ ఏర్పాటు అయినట్లు వెల్వడిన వార్త విని తాను ఆశ్చర్య పోయానని ఆలిండియా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణసింగు అన్నారు.

ఈ విలీనీకరణకు రాష్ట్రపార్టీగాని కేంద్రపార్టీగాని అనుమతి నియిలేదనీ అసలు ఇందుకు ఎవరూ సంప్రదించనే లేదనీ శ్రీ రాజనారాయణసింగ్ అన్నారు. యు. పి. అసెంబ్లీలోని సోషలిస్టు వర్గమువారు సోషలిస్టుపార్టీ నియమావళిని, విధానాన్ని ఉల్లంఘించడమే కాక ప్రజాస్వామ్య ప్రవర్తనకే యీ వ్యవహరణ విరుద్ధమని శ్రీ రాజనారాయణసింగ్ తెలిపారు.

పోలీస్ హెడ్‌క్వార్టర్సుకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు, డిసెం 14

హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ నగరంలోని యూసుఫ్‌గూడాలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు 1వ బటాలియన్‌కు చెందిన 817 క్వార్టర్సుకు రూ. 1,61,889ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విద్యుచ్ఛక్తి (పాకెట్టులు, బోర్డు) చీఫ్ ఇంజనీరు ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు ఆమోదించారు.

ఐదుగు రాజ్యాల్లో కుటుంబ నియంత్రణ

కార్యక్రమాలకు సమన్వయ సమితి ఏర్పాటు

న్యూయార్క్, డిసెం 14

ఐదుగురాజ్యాలు కుటుంబనియంత్రణ కార్యక్రమాలకు సమన్వయ సమితి నుండి సహాయం పొందడానికి ఉద్దేశించిన సమగ్రాత్మక పథకాన్ని నిన్న సమితి ఆర్థిక సంఘం ఆమోదించింది.

ఈ పథకానికి అనుకూలముగా 48 ఓట్లు, వ్యతిరేకంగా 14ఓట్లువచ్చాయి. 42 దేశాలు తటస్థంగా ఉన్నాయి.

కుటుంబ నియంత్రణ పథకాన్ని రోమన్ కాథలిక్ దేశాలు, రష్యా కూటమి రాజ్యాలు వ్యతిరేకించాయి.

గైట్‌స్కెల్ మాస్కోప్రయాణం

లండన్, డిసెంబర్ 14

బ్రిటిష్ ప్రతిపక్ష కార్మిక పార్టీ నాయకుడు హ్యూగైట్‌స్కెల్ జనవరి 1న అయబుదేశ రాష్ట్రానికు మూడు దినాల పర్యటనకై వెళుతాడు. రష్యా ప్రధాని నికితా క్రుశ్చేవ్, గైట్‌స్కెల్‌ను ఆహ్వ

సాయుధ దళాల్లో చేరే విద్యార్థులు, టీచర్లు

అలహాబాద్ యూనివర్సిటీ కీలక కల్పన

అలహాబాదు, డిసెం 14

ప్రస్తుత అశాంతగల పరిస్థితిలో సాయుధ దళాల్లో చేరదలచిన విద్యార్థులు ప్రతిదినం తరగతులకు హాజరు కాకుండానే పరీక్షలకు కూర్చోవే సౌకర్యాన్నికల్పిస్తూ నిన్న అలహాబాద్ విశ్వవిద్యాలయం విద్యామండలి నిర్ణయించింది.

సాయుధ దళాల్లో టీచర్లకు వేతనం లేకుండా ప్రత్యేక సెలవు మంజూరు చేయడానికి కూడా నిర్ణయించింది. ఈటీచర్లకు దీనివల్ల ఇబ్బంది మెంట్లకు సీనియార్టీకి ఏమీ ఆటంకం కలుగదు.

వర్గల్ సమితి ఉపాధ్యాయసంఘం ఎన్నికలు

వర్గల్, డిసెంబరు 18

స్థానిక మిడిల్ స్కూలులో ఈనెల 2న వర్గల్ సమితి ఉపాధ్యాయ సర్వ సభ్య సమావేశము జరిగింది. మెదక్ పరిషత్తుఉపాధ్యాయసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ బి. విఠల్ రెడ్డిగారి పర్యవేక్షణలో 62-63 సంవత్సరమునకు యీదిగువ కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు శ్రీ ఎ. యస్. సుందరరావు (ములుగు) ఉపాధ్యక్షుడు శ్రీ వి. రామయ్య (మీనాజీపేట) కార్యదర్శి శ్రీ పి. రాజులు [వర్గల్] సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. బాలరాం [సింగన్నగూడెం] కోశాధికారి శ్రీ సి. జయప్రకాశం [కౌడర్ పల్లి] మేధావివర్గిక కరస్పాండెంట్ శ్రీ బి. వెంకట నరసింహస్వామి.

"నర్సింగ్‌లో జాతీయ అవసర కోర్సు"

కింగ్ కార్టి ఆస్పత్రి, విశాఖపట్నం, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి హైదరాబాద్, గాంధీ ఆస్పత్రి సికింద్రాబాద్, గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి, గుంటూరు, గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి కర్నూలు, గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి హైదరాబాద్, ఎస్. జి. ఎమ్. ఆస్పత్రి వరంగల్, సూపరింటెండెంటుచే ఆక్సిలరీ నర్సుల శిక్షణలో ప్రవేశముపై మహిళా అభ్యర్థులనుండి 26-12-1963 వ తేదీ దరఖాస్తులు కోరబడుచున్నవి

డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ అడ్రసుకు పంపే దరఖాస్తులు పరిశీలించబడవు.

విద్యాయోగ్యతలు: శిక్షణకు కనిష్ఠ సాధారణవిద్యాయోగ్యతలు ఎస్. ఎస్. ఎల్. సి. పాస్. ఎస్. సి. మెట్రిక్యులేషన్ పూర్తి చేసినవారు లేక తప్పినవారు.

శిక్షణలో ప్రవేశపు సమయమునకు అభ్యర్థి వయస్సు 17 సంలకు పైగానూ 30 సం॥ లోపుగానూ వయస్సు వుండవలెను.

నోటు: అవివాహితుల, వితంతువులు ఇతరులు యెవ్వరూలేని అభ్యర్థినులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

(2) దిగువ సదాహరించిన సర్టిఫికెట్లతో దిగువ ఫారములో దరఖాస్తులు పంపవలెను ప్రభుత్వ వైద్యాధికారినుండి ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ స్కూల్ సర్టిఫికెట్ కాపీలు గత 8 సంల లోపు టీకా నేషన్ లేక రిటీకా నేషన్ సర్టిఫికెట్ స్కూల్ అధికారినుండి నడవడి సర్టిఫికెట్సు అభ్యర్థిని చదివిన ఇన్‌స్టిట్యూషన్‌నుండి వేరుగా ఎక్కడ శిక్షణకు పోదలచియున్నారో అట్టి సంస్థకు అందజేయవలెను.

ఆక్సిలరీ నర్సుల శిక్షణకు దరఖాస్తు:

(1) పూర్తి పేరు (పెద్ద అక్షరములలో)
(2) తండ్రి పేరు
(3) వయస్సు పుట్టిన తేదీ
(4) విద్యా యోగ్యతలు.
(5) పుట్టిన ప్రదేశము మరియు జిల్లా
(6) ఒంటరి/వితంతువు అయినది
(7) ప్రస్తుతపు పూర్తి అడ్రసు
(8) కోరబడిన డాక్యుమెంట్లు అన్ని జతపరచినది/లేనిది.

పైన పేర్కొనబడిన సమాచారమంతయు నాకు తెలిసినంతవరకు నిజమైనదని రూఢి చేయనైనది.

సైజు: దరఖాస్తుదారిని సంతకం

తేదీ:

కోర్సు ఇంగ్లీషులో 8 మాసముల కాలం జరుపబడును.

ఎన్నికయిన అభ్యర్థినులు (అన్ని కలుపుకొని) వెలకు రు. 60/- స్టయిపెండ్ పొందుటకు అర్హులు.

ఇంటర్వ్యూకు పిలువబడినప్పుడు సెలక్షన్ కమిటీముందు హాజరగుటకు అభ్యర్థినులు తమ స్వంత ఖర్చుపై హాజరుకావలెను.

(3) శిక్షణ పూర్తయిన తరువాత ఉద్యోగమిచ్చుటకు నమ్మకం లేదు.

(సం) కె. ఎన్. రావు
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్

జాతీయ రక్షణ నిధి సహాయార్థం

బ్రహ్మాండమైన

సైనిక దళాల 'బాల్ డాన్'

1963 జనవరి 19 వ తేదీన

బేగంపేట విమానాశ్రయం వద్ద

వివరాలకై వేచి చూడండి.

సైనిక దళాల 'బాల్' కమిటీచే ఏర్పాటు చేయబడినది

పోషకులు:- శ్రీమతి యస్. ఎం. శ్రీనగేష్
చైర్మన్:- రాజీ రామ్‌దేవ్ రావ్.

విదేశాలకు పసుపు అధిక ఎగుమతి

అవకాశాలు పరిశీలింపబడుతున్నట్లు వ్యవసాయమంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెం 14

గుంటూరుజిల్లా తెనాలి తాలూకాలో ముఖ్యమైన పంట అగు పసుపు విదేశాలకు ఎక్కువగా ఎగుమతి కానుంటే విషయము ఆలోచించడానికి దిగుమతి పంటల ఎగుమతిమండలి పూనుకున్నట్లు వ్యవసాయమంత్రి శ్రీ జలగం రెడ్డి తెలిపారు.

గుంటూరుజిల్లా పెద్దపాలెములో పసుపు పంట పరిశోధనా కేంద్రము పనిచేస్తున్నదనీ మేలురకము పసుపు పంటల్ని సాధించడానికి పసుపు పంట సేద్యపద్ధతిలో కొత్త విధానాలకు ఎరువుల వాడకానికి యీ కేంద్రంలో స్థానిక పసుపు రకాలేగాక విదేశీ రకాలుకూడా పరిశోధింపబడుతున్నాయని ఆయన వెల్లడించారు.

ఎక్కువ పంచదార దిగుబడికి అవకాశము ఉండేరకపు చెరకును పెంచడానికి కూడా పరిశోధనలు సాగుతున్నట్లు అనె న్లీ ప్రశ్నోత్తరాలసమయములో వ్యవసాయమంత్రి వెల్లడించారు. ఆరకపు చెరకు ఆధిక్యోత్పత్తి అవకాశాలు కూడా దృష్టిలో ఉంచుకొని పరిశోధనలు సాగుతున్నాయట.

రాష్ట్రములో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన బిల్లును త్వరలోనే అసెంబ్లీలో ప్రవేశపెడతారనికూడా మంత్రి చెప్పారు. వీలుంటే ప్రస్తుత సెషన్‌లోనే ప్రవేశపెట్టబడవచ్చునన్నారు. గాంధీనగర్‌లో ఐదువేల వచ్చే అలైమండి యీ వ్యవసాయ విశ్వవిద్యాలయము ప్రారంభము కావచ్చునని కూడా ఆయన పేర్కొన్నారు.

తెలంగాణలో 42మార్కెట్ కమిటీలున్నాయనీ వాటిలో 22 కమిటీలకు మార్కెట్ యార్డులు లేవనీ ఆయన తెలిపారు.

బంగాళాఖాతంలో తుఫాను సూచనలు

అమెరికన్ ఉపగ్రహంధ్రువీకరణ

వాషింగ్టన్, డిసెం 14

బంగాళా ఖాతములో తుఫాను రాబోతున్న సూచనలను అమెరికా వాతావరణ ఉపగ్రహ పరిశీలనలనవి నిపుణులు ధ్రువపరిచారు.

బంగాళాఖాతంలో తుఫాను రేపే మాదనలు కానవస్తున్నవనీ, తమ ఈ హెచ్చరిక సరైనదో కాదో ధ్రువీకరించవలసినదనీ భారత వాతావరణ సంస్థ కాలూకు జాతీయ వాతావరణశాఖ వారు ఉపగ్రహ కేంద్రాన్నికోరారు.

జూన్ 19వ తేదీన అమెరికా అంతరిక్షంలోకి పంపిన వాతావరణ ఉపగ్రహము అయిదవ సైరస్ ఆకాశనుంచి మబ్బులు కమ్ముకోడాన్ని ఫొటోలు తీస్తున్నది. అది ప్రతిరోజూ బంగాళాఖాతము మీదుగా కూడా రోజుకు 14 సార్లు భూమిచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నది. అయితే దాని కెమేరాలను ఈ ప్రాంతము ఫొటోలు తీసేటందుకు వీలుగా మొట్టమొదట అమర్చలేదు. కాని రేడియో ఆదేశాను సారముగా ఆ కెమెరాల దృష్టిమారి ఒక గంట లోపుగానే బంగాళాఖాతము మీద తుఫాను ఏర్పడుతున్న స్పష్టమైన టెలివిజన్ చిత్రాన్ని రేడియో ద్వారా భూమికి ప్రసారము చేసింది.

ఉత్తరముగా 10 డిగ్రీలు, తూర్పుగా 90 డిగ్రీల్లో మబ్బులు పెద్ద అపోస్ట్రోఫ్ రూపంలో కమ్ముకువచ్చి బంగాళాతం మధ్య తుఫాను ఏర్పడుతున్నట్లు కనిపించింది. ఆ తుఫాను వయనించే దిక్కును దీనితర్వాత ఫొటోల మూలముగా తెలుసుకో వీలవుతుంది.

ప్రపంచం నలుమూలలా శీతకాలములో వచ్చే తుఫానులను పూర్తిగా కనిపెట్టేందుకు మరో ఉపగ్రహం 6 వ సైరస్‌ను సెప్టెంబరు 18 న అంతరిక్షంలోకి పంపించారు.

సదాశివపేట బహిరంగసభలో 8 వేల నిధి వసూలు

చైనా దండయాత్రను నిరసిస్తూ మహిళలు, వర్తకులతో గొప్ప ఉరేగింపు

హైద్రాబాదు డిసెం 14

చైనా దండయాత్రను నిరసిస్తూ మొన్న మెదక్ జిల్లాసదాశివపేటలో జరిగిన బ్రహ్మాండమైన ఉరేగింపు .. బహిరంగ సభల సందర్భంగా జాతీయ రక్షణ నిధికి రు. 8282.18 లు వసూలైనాయి.

మొన్న మెదక్ కలెక్టర్ శ్రీ సి.ఎన్. శాస్త్రి, సూపరింటెండింగ్ ఇంజనీర్ మేజర్ రంగస్వామి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ జె. రాంరెడ్డి వాయిత్యాన సదాశివపేటలో పెద్ద ఉరేగింపు జరిగింది ఉరేగింపులో మూడోవంతు మహిళలు, కాలికలూ పాల్గొడము ఒక విశేషము. వర్తకులు కూడా చాలామంది తమ దుకాణాలు కట్టివేసి వచ్చి ఉరేగింపులో పాల్గొన్నారు.

తర్వాత రాంమందిర్‌లో బహిరంగ సభ జరిగింది. కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి ధరలు పెంచకుండా తోడ్పడవలసిందని వర్తకులనుకోరారు. ఈ పరిస్థితుల్లో స్వార్థముతో ప్రవర్తించే వారిపై తీవ్ర చర్యలు గైకొనవలగవని ఆయన హెచ్చరించారు.

మేజర్ రంగస్వామి అధికారులు నిజాయితీతో పనిచేయాలని ఉద్బోధించారు.

బహిరంగసభలో కలెక్టరు కావించినవిజ్ఞప్తి నిపురస్కరించుకొని అప్పటికప్పుడు రూ. 8282.18 నగదు రెండు చేతి గడియారాలు, రెండు కలాలు రక్షణ నిధికి సమకూరాయి. గడియారాల్ని టీచర్ శ్రీ బి. వాగభూషణం, కలాల్ని విద్యార్థులు యాదగిరి, విశ్వనాథం ఇచ్చారు. వాటిని వేలంవేయగా రూ. 281లు వచ్చాయి. ఇవి కాక 42 గ్రాముల బంగారముకూడా చేకూరింది. సదాశివపేట రక్షణసమితి కన్వీనర్ శ్రీ బి. బుచ్చయ్య 21 గ్రాముల బంగారము ఇస్తానన్నారు సభలో శ్రీలక్ష్మీనారాయణజాజీ రు. 1116లు, శ్రీ వి. అంజయ్య రూ 1016, శ్రీ జి. విశ్వనాథం రూ. 1016, జిల్లాపరిషత్తు హైస్కూలు వారు రూ. 954 లు ఇచ్చారు. మేజర్ రంగస్వామికి వేసిన పూలమాల రూ. 116లకు వేలం పాడబడింది.

జనగామలో 4 వేలకు పైగా సేకరణ

జనగామ పురపాలక సంఘం రక్షణ సమితి ఆధ్వర్యాన జనగామలో రక్షణ నిధికి రూ. 4211లు వసూలు చేయబడ్డాయి. ఇది జనగామ వసూళ్ళలో తొలిత్తాగాఇవ్వంబడింది. ఈమొత్తాన్ని డిసెంబరు 2 న వరంగల్లులో ముఖ్యమంత్రికి అందజేశారు. విరాళాలు ఇచ్చిన వారిలో కొందరు ప్రముఖులు వీరు.

మారంపల్లి సర్వీస్ [860], ఎస్. బాలరాజ్ అండ్ కో. రాంచందర్ రూ 800, పానీగ్ చంద్రయ్య రూ. 275, గంపా లక్ష్మీనారాయణ రూ. 249, పబ్బా బాలనారాయణ రూ. 170, శిడిగం రాజలింగయ్య రూ. 169, చందానరసింహులు రు. 150. స్థానిక రక్షణ సమితివారు రూ. 958 వసూలు చేశారు.

లక్పెట్టిపేట పంచాయతి సమితి నుండి రు. 1188

లక్పెట్టిపేట పంచాయతి సమితి ప్రాంతం ప్రజలు దేశ రక్షణ నిధికి రు. 1188 లు సమర్పించారు. అధికారులు కూడా ఒకరోజు వేతనం ప్రకటించి వెయ్యి రూపాయలు ఇచ్చారు. పంచాయతి సమితి అధ్యక్షుడు ఒక నెల వేతనముఇచ్చారు. ప్రజలనుండి బంగారు ఉంగరాలు కూడా లభించాయి. శ్రీయుతులు టి. రత్నాకర్ రావు, ఆదిత్యప్రసాద్, లక్ష్మీనారాయణలు వందేసి రూపాయలు విరాళముగా ఇచ్చారు మొదటిఇరువురూ బంగారు ఉంగరాలు కూడా అందజేశారు.

వరంగల్‌లో గీతాజయంతి ఉత్సవాలు

వరంగల్, డిసెం 14

వరంగల్‌లో ఈ నెల 7వ తేదీన గీతాజయంతి ఉత్సవములు ప్రారంభమయినవి. మొదటిరోజు సాయంత్రము వేళకి స్థానిక అడ్వొకేటు శ్రీ టి. లక్ష్మీనరసింహాచార్యులు అధ్యక్షత వహించారు శ్రీమాన్ న.చ. రఘువాధాచార్యులు- 9వతేదీన అ. వెంకట నరసింహాచార్యులు మొ॥ వారు ప్రసంగించారు. గీతాప్రచారక పరిషత్ పక్షమున జరుపబడిన గీతా జయంత్యుత్సవములలో శ్రీమతి కమలా రాఘవన్ గారి సంగీత కచేరి జరపబడింది. మార్దంగికరత్న ఓలేటిరంగాచార్యులు మృదంగం వాయించారు. శ్రీ హనుమచ్ఛాస్త్రి వయొలిన్ వాయించారు. వ్యవస్థాపకులు శ్రీ ఎం. రామాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బ్రూనీలో విప్లవం ఆకాచివేత

సింగపూర్, డిసెం 14

బ్రిటిష్ దూరప్రాచ్యపదాతిదళాల సహాయసేనాని జనరల్ సర్ నిగెల్ పొయెట్ నిన్న ఇక్కడొక ప్రకటనచేస్తూ ప్రజలలో శాంతిభద్రతలట్లు విశ్వాసము కలిగేవరకూ బ్రూనీలో బ్రిటిష్ సేనలు ఉండగలవని తెలిపాడు.

బ్రూనీపరిస్థితి పరిశీలనకుపర్యటించి వచ్చిన జనరల్ పొయెట్ నిన్నటి ప్రకటనలో విప్లవకారులు అడవుల్లోకి పారిపోయి గెరిల్లా యుద్ధ పద్ధతులు అవలంబించజాలరని ధృవపరచుకున్న విమ్మటనే బ్రిటిష్‌దళాలు వైదొలుగుతాయని కూడా అన్నాడు.

ఈ విప్లవములో ఇండోనీషియా హస్తం ఉన్నట్లు ఆధారాలు లేవని కూడా ఆతడు తెలిపాడు.

బ్రూనీ సుల్తాన్ భవనాన్ని పూర్తిగా సాయుధులయిన గూర్ఖాదళాలు చుట్టుముట్టాయనీ యుద్ధసమయంలో స్థానిక ప్రధాన సినిమాహాలు రద్దుగా పోయింటుము జరిగి 300 మంది యుద్ధఖయిదీలను అదుంచారనీ నగరములోని ప్రధానమయిన హోటలు సైనిక కేంద్రముగా మార్చబడిందనీ కూడా తెలుస్తున్నది.

బ్రూనీ పట్టణ లో కర్ఫ్యూవిధించబడింది. కర్ఫ్యూను ఉల్లంఘించిన ఇద్దరు చైనావారిని బ్రిటిష్ దళాలు కాల్చివేశాయి.

ఈ బ్రూనీ విప్లవంలో దాదాపు 2వేలమంది విప్లవ కారులు పాల్గొంటున్నారనీ 250 మంది ఖయిదీలుగా పట్టుబడ్డారనీ విప్లవ కారులెందరు చనిపోయిందీ తనకు తెలియదని జనరల్ పోయెట్ తెలిపాడు. విప్లవసేనకు సరైన శిక్షణలేదని వారికి యుద్ధానుభవం ఏమీలేదనీ ఆతడు అన్నాడు. వారికి సరిగా ఆయుధాలు కూడా లేవట.

సిరియాలోని నూనె గనుల కేంద్రాలన్నీ సరిగానే ఉన్నాయనీ బూటి తేమీ జరుగలేదనీ కూడా జనరల్ పోయెట్ చెప్పాడు.

జనరల్ పోయెట్ గత రెండురోజులలో మూడుసార్లు సుల్తాన్ నర్ ఉమర్ సైఫుద్దీన్‌తో మాట్లాడారట. సుల్తాన్ తన కార్యాలయంలోనే నివసిస్తున్నాడట.

సారవాక్‌లోని సిబూ, పిపుటి నగరాలలోనూ బ్రూనీలోని టుటాంగ్ నగరంలోను ఇంకా విప్లవ దళాలు బ్రిటిష్ సేనలతో పోరాడుచున్నాయట. విస్తృతం బ్రూనీలో 8 వేలమంది బ్రిటిష్ సైనికులున్నారని కూడా తెలుపబడింది.

షేక్ అజహరి విజ్ఞప్తి

బ్రూనీ విప్లవకారులకు సాయపడాల్సిందిగా విప్లవప్రధాని షేక్ అజహరి మనిలానుండి నేడు ఆసియా రాజ్యాలన్నింటికి విజ్ఞప్తి చేశాడు. తెలుళ్ళ ద్వారా సైనికుల్ని పంపాల్సిందిగా ఆతడు ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్ణో ప్రధానులను కోరుతున్నాడట. సమితితో బ్రూనీ నూతన ప్రభుత్వాన్ని సభ్యదేశంగా తీసుకోడం విషయమై ఉభయులు కూడా తెలుపలేదు. అజహరి పలహోదారుగా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడుగా ఉండి మృతి చెందిన ఓస్మెనా కుమారుడు నిజానియోగా వ్యవహరిస్తున్నాడట.

పాక్ సిపాయీలచే ఒక భారతీయుని అపహరణ

కరీంగంజ్, డిసెం 14

కరీంగంజ్ సరిహద్దులలోగల లాటిటిల్లా గ్రామంలో కొందరు పాకిస్తానీ సిపాయీలు ప్రవేశించి ఒక భారతీయుని ఎత్తుకునివెళ్లారు. ఈ సంఘటన ఈ వారంప్రారంభంలో జరిగింది.

పలువురు పాకిస్తానీలు భారతగ్రామములో ప్రవేశించి చేలపైగల పంటలు కోసుకొని వెళ్ళారట. భారత భూభాగంలో ప్రవేశించి పశువులను పాకిస్తానీలు తమతో వెళ్ళడం నిత్యకృత్యంగా జరుగుతున్నదట.

కాచీగూడ రైల్వేస్టేషన్‌లో బంగారపు గొలుసు దొరికిన వైనం

హైదరాబాదు డిసెం 14

సెంట్రల్ రైల్వే కాచీగూడరైల్వే స్టేషనులో మూడవతారీఖు విశాఖపట్టణపద్ద 3 సంబరు 7 వ తేదీన రైల్వే స్వీపరుకు 14 తులాల బంగారం అయివున్న ఒక బంగారు గొలుసు దొరికింది. సాధారణముగా మార్వాడీలు ధరించే పద్ధతిలో యీ గొలుసుంది. ఇది కలిగిన కవరులో కాచీగూడ రైల్వే స్టేషన్ మాస్టర్ వద్ద భద్రపరచబడింది. పోగొట్టుకున్న వ్యక్తులు క్లెయిమ్ చేయవచ్చు.

వ్యవసాయోత్పత్తులు ఇతర సరుకులు

ధరలు ఒకేతీరులో ఉండేలా చూడాలని సూచన

న్యూఢిల్లీ, డిసెం 14

ఉక్కు, సిమెంటు, టైర్లు, కిరోసిన్ లాంటి సరుకుల ధరలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలస్థాయి సమతూకములో ఉండేలా చూడాల్సిన అవసరంకలదని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీధరలఉపసంఘంలో పలువురు సభ్యులు సూచించారు.

ఉత్పత్తి చేయబడే సరుకులతోవ్యవసాయసరుకులధరలకు సమన్వయం ఉండాలని శ్రీ విభూతిమిశ్రా కోరారు. శ్రీమిశ్రా మరియు ఇంకొక సభ్యుడు జనుము మరియు ప్రత్తిఉత్పత్తి దారులకు ధరలు నిలకడగా ఉండేలాచూడటకు ఇచ్చేందుకు తగువర్యాల ప్రభుత్వాలిస్తుతో చాలని సూచించారు. కలకత్తాలో జనుముధర మడుగుకు రు. 80 ఉండగా బిహార్‌లో జనుపనార ఉత్పత్తి దారులకు మణుగుకు రు. 13.10 మాత్రమే పడుతున్న దన్నారు.

ఈ ఉపసంఘ చర్చలలో సద్యనిషేధ తనిష్యత్తు గూడా పరిశీలనకు వచ్చింది.

రక్షణ నిధికి ఇండియన్ టీ అసోసియేషన్ విరాళం

లండన్, డిసెం 14

భారత రక్షణ నిధికిగాను లండన్‌లోనిఇండియన్ టీ అసోసియేషన్ వారు 107874 స్టెర్లింగ్‌ల చెక్కును భారత హైకమీషనర్ శ్రీ ఎం.సి. చాగ్లాకు సమర్పించారు. ఆగ్నేయ భారత దేశములో తేయాకు వ్యాపార వర్గాల ద్వారా యీ ధనం స్టెర్లింగుల్లోనే యివ్వబడింది.

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి

హైద్రాబాద్, డిసెం 14

1962 నవంబరి నెలలో సింగరేణి గ్రూపు గనుల్లో 295101 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. శ్రీశం సంవత్సరము నవంబర్ నెలలో 266288 టన్నుల బొగ్గు ఉత్పత్తిజరిగింది.

గౌహతి యూనివర్సిటీ తరగతులు జనవరిలో ప్రారంభం

గౌహతి, డిసెం 14

సరిహద్దులలో యుద్ధతీవ్రతవల్ల నవంబరు 20 న మూసివేయబడిన గౌహతివిశ్వవిద్యాలయం తరగతులు తిరిగి జనవరి 2 న ప్రారంభించబడుతాయి. వాయిదా వేయబడిన 1962 సంవత్సరపు పరీక్షలుకూడా జనవరి 7 నుండి జరుగుతాయి. 1963 పరీక్షలు మార్చి 4న ప్రారంభమవుతాయి.

3వ వారము
ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్స్
భార్యా భర్తలు
(తెలుగు)
తా॥ ఎ. వాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, పద్మనాభం, గిరిజ.
దిల్‌షాద్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-30, 9-30
—నవయుగ

నేటి రాత్రి
ప్రసాద్ ప్రొడక్షన్:
ససురాల్

తా॥ రాజేంద్రకుమార్, సరోజాదేవి, సుశీల, లలితాపవార్.
దర్శకత్వం: టి. ప్రకాశరావు
సంగీతం: శంకర్ జైకిషన్
మినర్వా-సికింద్రాబాద్.
ఆటలు: 9-30, 6-30, 9-30
—ప్రసాద్ పిక్చర్స్ విడుదల.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను
RINGOZONE
జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

అమున్ ప్రొడక్ట్సు
కొరకు
న్యూ మున్సిపల్ మర్చెంట్సు, కోఠి సుల్తాన్‌బజార్ & నియో మైసూర్ కేఫ్ బిల్డింగ్స్, లకిడీకాపూల్
వద్దగల మా అమ్మకపు ఎంపోరియములకు దయచేయండి.
* అధునాతనమైన బాబాసూట్లు, ఫ్యాన్సీ & అపోర్టెడ్
* నూలు ఫ్రాక్స్ * సిల్కు, నూలు బుష్‌షర్టు
* పార్కర్ సూట్స్ * జర్కిన్స్
సరసమైన ధరలకు లభించును.
నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వముచే ఏర్పాటు చేయబడిన సహకారంతో ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్స్‌నే తయారు చేయబడినవి.
రాబోవు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములోని మా స్టాల్ సందర్శించండి.
(SABA)

12వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్
రక్త సంబంధం
(తెలుగు)

తా: ఎన్.టి. రామారావు, సావిత్రి, దేవిక, కాంతారావు, గిరిజ, రేలంగి రమణారెడ్డి, సూర్యకాంతం.
దర్శకుడు: వి. మధుసూదనరావు
సంగీతం: ఘంటసాల
కమల్ - హైదరాబాద్
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు రాజరాజేశ్వరి- వరంగల్ ఆలోక్ - నిజామాబాద్
—ఈస్టిండియా రిలీజ్

10వ సంయుక్త వారం!
విశాల్ ప్రొడక్షన్స్ వారి:
మదనకామరాజు కథ
(తెలుగు)
తా: కాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, రాజబాబు, అమరనాథ్.
రాహత్ - ముషీరాబాద్, సెలెక్టు - బొల్లారం
ఆటలు: 2-45, 6-30, 9-30.
4వ వారం శ్రీరామ్- వరంగల్.
3వ వారం శ్రీ ప్రభాత్- నిజామాబాద్
తరువాత మార్పు: రీగల్ - హైదరాబాదు
పూజా పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారం
పద్మిని పిక్చర్స్ (మద్రాసు) సమర్పించు:
దిల్ తేరా దీవాన
తా: పద్మిణీదేవి, మాలాసిన్హా, మహమూద్, సుశీలాదేవి, పాండే, ఓంప్రకాష్.
జమ్ ఖుద్ & ఆలంగార్
(పర్కంటిపల్లు) హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-30, 9-30.
"దిల్ తేరా దీవాన యొక్క శ్రావ్యమైన పాటలను సిలోన్ రేడియో నుండి ప్రతి మంగళవారం రాత్రి 8-30 కు గురువారం రాత్రి 8-0 గం॥ ఆదివారం ఉ॥ 11-0 గం॥ వినండి."

8వ వారము
అమరా ప్రొడక్షన్స్ సమర్పించు దేవర్ ఫిల్మ్స్
వీరపుత్రుడు
(తెలుగు)
తా: వి. సరోజాదేవి, కన్నాంబ, ఎమ్.ఆర్. రాధ, ఎమ్.జి.రామచంద్రన్.
సాగర్- హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
లక్ష్మి- వరంగల్ శశి మహల్ - రాయచూర్
జై హింద్ టాకీస్ - సూర్యాపేట్
—వాడి విడుదల.

కాస్పో
లాజెంజెస్
గొంతువాపును నివారించి కాపాడును

APHALI
ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లిమిటెడ్
స్టేషన్ రోడ్, అహమ్మద్‌నగర్
మెర్చంట్స్: దుర్గాడ్రగ్ స్టోర్స్
బాలకృష్ణ మేనరు రోడ్, గాంధీనగర్, విజయవాడ—3 కృష్ణా.

సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: "అలీవిల్లా" 6-3-655
సోమాజిగూడ, హైద్రాబాద్-4. (ఆం. ప్ర.)
తేది: 20-11-1962

ప్రకటన

దిగువ సదాహరించిన వ్యవహారములు చర్చించుటకుగాను సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ యొక్క 28 వ వార్షిక సర్వసభ్యసమావేశమును కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం "అలీవిల్లా" 6-3-655 సోమాజిగూడ, హైద్రాబాద్-(ఆం ప్ర.) నందు 18-1-63 బుధవారం సా: 4-0 గం॥ జరుపబడునని ఇందుమూలమున తెలపనైనది.

(1) 1962 జూన్ 30 తేదీకి అంతమయిన సంవత్సరానికి కంపెనీ డైరెక్టర్ల రిపోర్టు ఆడిటెడ్ అకౌంట్స్ పరిశీలన.

(2) ప్రిఫర్డ్ & సాధారణ షేర్లపై డివిడెండ్ల తీర్మానం.

(3) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 122 వ ఆర్టికల్ ప్రకారం రిటైరగుచున్న (i) శ్రీ ఎస్. సుందరేశన్ (ii) ఖాన్ బహదూర్ సి. వి. శారాపూర్ వాలాలస్థానే డైరెక్టర్ల నియామకం: వీరు తిరిగి ఎన్నికకు అర్హులు.

(4) శ్రీ ఎస్. సుందరేశన్ 65 సం॥ వయస్సు కలిగియుండి (పుట్టిన తేది 18-1-1896) మరియు కంపెనీ మేనేజింగ్ ఏజంట్లయిన మెసర్స్ బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్; మేనేజిమెంటు క్రింద వున్న కార్పొరేట్ బాడీలో కార్యాలయపు లాభదాయకమైన పదవి నిర్వహించుచున్నారు. కంపెనీ డైరెక్టరుగా శ్రీ ఎస్. సుందరేశన్ ను తిరిగి నియమించుటకుగాను కంపెనీ సభ్యుని నుండి వచ్చియున్న ఒక ప్రత్యేక నోటీసు దిగువ సదాహరించబడియున్నట్టిది ఆమోదమునకై వాటాదార్లకు తెలియజేయనైనది. "కంపెనీ మేనేజింగ్ ఏజంట్లయిన మెసర్స్: బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్ క్రింద కార్పొరేట్ బాడీలో కార్యాలయమునకు లాభదాయకమైన పదవి నిర్వహించుచున్న శ్రీ ఎస్. సుందరేశన్ 65 సం॥ వయస్సు నిండినప్పటికి కంపెనీ డైరెక్టరుగా తిరిగి నియమించనైనదనియు 1956 కంపెనీల చట్టపు 280 సెక్షన్ ప్రకారము డైరెక్టరుకు నిర్ణయించబడిన వయఃపరిమితి వీరివట్ల వర్తించదని ఇందుమూలమున తీర్మానించనైనది.

శ్రీ ఎస్. సుందరేశన్ వ్యాపారదక్షత మరి పరిపాలనానుభవము కలిగియున్నారు: వీరి పదవీకాలంలో కంపెనికి ఎంతో లాభదాయకమైన విలువైన సలహా లభించియున్నది. కావున కంపెనియొక్క లాభదాయకమైన దృష్ట్యా వీరినుండి సలహా పొందుట అవసరమైయున్నది.

(5) శ్రీ ఖాన్ బహదూర్ సి. వి. శారాపూర్ వాల 65 సం॥ వయస్సు కలిగి యున్నారు. (పుట్టిన తేది 8-9-1896) కంపెనీ డైరెక్టరుగా శ్రీ ఖాన్ బహదూర్ సి. వి. శారాపూర్ వాలను తిరిగి నియమించుటకు కంపెనీ సభ్యునినుండి ఒక ప్రత్యేక నోటీసు వచ్చియున్నందున అట్టి దిగువ సదాహరించి ఆమోదమునకై వాటాదార్లకు తెలియజేయనైనది

శ్రీ ఖాన్ బహదూర్ సి. వి. శారాపూర్ వాల 65 సం॥ వయస్సు నిండియున్నప్పటికి తిరిగి వీరిని కంపెనీ డైరెక్టర్‌గా నియమించనైనది. మరియు 1956 కంపెనీల చట్టపు 280 సెక్షన్ ప్రకారం నిర్ణయించబడిన వయఃపరిమితి వీరివట్ల వర్తించదు.

శ్రీ ఖాన్ బహదూర్ సి. వి. శారాపూర్ వాల కంపెనీ డైరెక్టరుగా నియమించబడినప్పటినుండి అవసర సమయములలో అనేక విధములైన విలువగల సలహాల నిచ్చియున్నారు. కంపెనీ అవసరముల దృష్ట్యా వీరి సలహాలు అవసరమయి వున్నందున వీరి నియామకం అవసరమయి బోర్డులో వుంచనైనదని తీర్మానించనైనది.

(4) ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు ఆడిటర్ల నియమించి వారి పారితోషికం నిర్ణయించుట.

కంపెనీకి ప్రస్తుతం ఆడిటర్లుగావున్న మెసర్స్: ఎస్. వి. బిల్ మోరియా అండ్ కంపెనీ, రిటైరయి తిరిగి ఎన్నికకు అర్హులు.

బోర్డు అనుమతిన
సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ తరపున.
పి. ఎల్. భండారి, కార్యదర్శి.

నోటు:- (1) కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును. తన తరపున ప్రాక్సీని నియమించవచ్చును అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడై వుండనవసరం లేదు.

(2) కంపెనీవాటా పుస్తకం 10-12-1962 నుండి 22-12-62 వరకు రెండు రోజులు కలిపి మూసివుంచబడును.

(3) మంజూరయినప్పుడు డివిడెండ్లు 22-12-1962 వరకు కంపెనీ సభ్యుల రిజిస్టర్ లో పేర్లుగల వాటాదార్లకు 20-2-1963న లేక తరువాత చెల్లించబడును.

హైద్రాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్

(1956 కంపెనీల చట్టపు 412 (3) సెక్షన్ ప్రకారం)

ప్రకటన

కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ ఎ. రామమూర్తి బి. ఎ. బి. ఇ ఎమ్. ఐ. ఇ. ప్రస్తుతము అమలులోవున్న నిబంధనల మరకుల ప్రకారం 1963 ఏప్రిల్ ఆఖరువరకు కంపెనీ సర్వీసుల పొడిగించుటకు అనుమతిపొందుటకై 1956 కంపెనీల చట్టము 269, 310 సెక్షనులు మరియు వుంటేయెడల వర్తించే యితర నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు తయారు చేయబడుచున్నదని ఇందుమూలమున కంపెనీసభ్యులకు తెలియజేయనైనది.

హైద్రాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ తరపున

హైద్రాబాద్ (ఆం. ప్ర.) 12-12-1962 — (ఎమ్. ఎఫ్. మసూద్) స్పెషల్ ఆఫీసర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

హైద్రాబాద్ (ఆం. ప్ర)

వేలం ప్రకటన

గోడ గడియారములు, పెట్రోమాక్స్ లాంతర్లు, టేబుల్ దంతాలు, రేడియో, విరిగిపోయిన కౌంటర్లు, పార్టిషన్ పీసులు, కుర్చీలు, టేబుల్స్, ఖాళీ నిరాబాడీలు, సైకిళ్ళు, మోటార్ టైర్లు, ట్యూబులు మరియు బ్యాటరీలు మొదలగు చిల్లర వస్తువులు బ్యాంక్ యొక్క ప్రధాన కార్యాలయావరణము గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్ నందు 16-12-1962 ఉ॥ 10-0 గం. బహిరంగ వేలములో అమ్మబడును. ఉద్దేశ్యముగల వాటాదార్లు వేలమునకుగల వస్తువుల వివరములు మరియు వేలం ఇతర నిబంధనలకొరకు రెడ్‌స్టార్ మరియు స్టేషనరీశాఖ ఆవరణలోగల అకౌంటెంట్‌తో సంప్రదించగలరు. వేలం వస్తువుల జాబితా బ్యాంకు యొక్క ప్రధాన కార్యాలయావరణలోని నోటీసుబోర్డుపై అంటించబడియున్నది. వేలమునకుగల వస్తువులను 18-12-62 నుండి 15-12-62 వరకు ఉదయం 11 నుండి సాయంత్రం 8-0 మధ్యన బ్యాంకుఆవరణలో తనిఖీ చేసుకోవచ్చును. ఏ కారణము చూపక ఏ పాటనైన నిరాకరించుటకు బ్యాంకువారు హక్కు గలిగియున్నారు.

వాణిజ్య వార్తలు

మెసర్స్ కళ్ళ సూర్యనారాయణ
కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్
ఫోన్ నెం 4412
హైద్రాబాద్, డిసెం 14
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)	
పాలకుంబు బియ్యం	44-00 55-00
గుజ్జాలు	47-00 58 00
నెం. 19 నెంబర్లు	45-00 58-00
దొడ్డుబియ్యం	48-00 48-00
జవంగి	42-00 48-00
జానకరాలు	46-00 54-00
అంగారుకిరాలు	80-00 82-00
గొట్టెబియ్యం	38-00 41-00
24 నెంబర్లు	61-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	59-00 60-00
పాండర్లు	49-00 54-00
వరంగల్ పాండర్లు	60-00 74 00
కుసుమబియ్యం	56-00 57-00
పచ్చజొన్నలు	33-00 35-00
పట్టిజొన్నలు	38-00 45-00
తెల్లజొన్నలు	52-00 58-00
వనుపు	164-00 168-00
యెల్లిగడ్డ	96-00 103-00
తెల్లనువ్వులు	90-00 110-00
ఆముదాలు	56-00 58-00
ధనియాలు	40-00 52 00
కుసుములు	63-00 65-00
ఇలాతిపల్లు పెద్ద	86-00 88-00
ఇలాతిపల్లు చిన్నది	68-00 68-00
ఇవ్ సిగోరుపులు	62-00 70-00
కందులు పెద్దవి	51-00 55-00
కందులు చిన్నవి	47-00 50-00
మినుములు	58-00 64-00
సెనగలు	48-00 46-00
పెసలు	45-00 47-00
ఉలవలు	84-00 86-00
తెల్లం	51-00 60-00
మిరపకాయలు	280-00 276-00
చింతపండు	75-00 110-00
నువ్వులు	75-00 106-00
యెల్లిగడ్డ	25-00 86-26
కర్ఖానా గోధుమలు	60-00 68-00
పత్తిగింజలు	87-00 89-00
కందిపప్పు పెద్దది	72-00 75-00
కందిపప్పుచిన్నది	66-00 69-00
పెసరపప్పు	50-00 56-00
మినుపప్పు	87-000 89-00
పెసరపప్పు	63-00 65-00
పట్టుమూట 210కిలోలు	16-81 13-81
కల్లుసీండి	24-50 21-75

వెండి బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారి చంద్రయ్య
ఫోన్ నెంబర్ - 4890
హైద్రాబాద్, డిసెం 13

బంగారము	108-50
ఆర్నోర్ చిపి	108 75
నగలు	78-00
వెండి [1 కిలో]	200-00
చిల్లర 10 గ్రాములు	2-06

సిర్పూర్ పేపర్‌మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం: "అలీవిల్లా"
6-3-655 సోమాజిగూడ.
హైద్రాబాద్ 4. (ఆం. ప్ర.) తేది: 1-12-1962

ప్రకటన

దిగువ సదాహరించిన ప్రత్యేక తీర్మానమును పరిశీలించి అవసరమయ్యే ఎడల మార్పులతోను లేక యథాప్రకారం ఆమోదించుటకు గాను సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశమును కంపెనీ రిజిస్టర్ కార్యాలయం: అలీవిల్లా 6-3-655, సోమాజిగూడ. హైద్రాబాద్ - ఆం. ప్ర. యందు 16-1-1963 బుధవారం సా. 3-30 గం. జరుపబడునని ఇందు మూలముగా తెలుపనైనది.

ప్రత్యేక తీర్మానం

"కంపెనీ అసోసియేషన్ మెమొరాండం యొక్క క్లాజు నెం. 111(3) లోని ఆఖరు పదముగా వున్నట్టి "అజెక్టు" పదము తరువాత లేక పదయిన రాజకీయ లేక జాతీయావసరములు లేక అజెక్ట్సు పదముం పెట్టుటకు కంపెనీ అసోసియేషన్ మెమొరాండం మార్పునకు తీర్మానించనైనది.

బోర్డు అనుమతిన
సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ తరపున.
పి. ఎల్. భండారి కార్యదర్శి

నోటు:- కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరయి వోటుచేయవచ్చును. తనతరపున ప్రాక్సీని నియమించవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడై వుండనవసరం లేదు.

1956 కంపెనీల చట్టము 173 సెక్షన్‌లో కోరబడిన ప్రకారం వివరాత్మకమైన జాబితాను కంపెనీ వాటాదార్లకు పంపబడియున్నది.

నేటి రాత్రి — నేటి రాత్రి

పైసా వుంటే అందరు మాకు బంధువులంటారు.
పైసా పోతే కన్నబిడ్డలే ఛీ పో అంటారు.
చెవులకు చేటలు కడుతారు.
సారథీ స్టూడియోస్ వారి "ఆత్మబంధువు" లో చూడండి.

సారథి స్టూడియోస్:

ఆత్మబంధువు

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, కన్నాంబ, పద్మనాభం, గిరిజ, శారద.

దర్శకత్వం: రామకృష్ణ.

దీపక్ & రాజేశ్వర్
హైద్రాబాద్. నిజాంబాద్.

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30.
మరియు శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

—వ వ యు గ.

మద్రాస్ - హైద్రాబాదు విద్యుత్సంబంధనల క్రోడీకరణ

పరిశీలనలో వున్నదని కౌన్సిల్లో విద్యుత్ మంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెం 14

కోవరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఖరీదు చేయుటకై 1959-60లో రూ.22,12,500లు 1960-61 లో అప్పు యివ్వబడిందని, 1961-62 లో అలాంటి ఋణము యివ్వలేదని రాష్ట్ర ఆర్థిక సహకార శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ పి. నరసింగరావు ప్రశ్నకు జవాబు చెప్పారు.

సెకండరీ ఎడ్యుకేషన్ కమీషన్ సిఫారుసుల దృష్ట్యా ఉపాధ్యాయులచే క్లాస్ రూములో మార్గదర్శకమైన సాహిత్యాన్ని రూపొందింపచేయాలన్న ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వము సిద్ధం చేసిందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి. వి. రాజు శ్రీ వి.పి. రామవాచారికి తెలిపారు.

మారిన్ యింజనీరింగ్ కాలేజి వ్యవహారం

వాల్తేర్‌లో మారిన్ యింజనీరింగ్ నెలకొల్పాలన్న ప్రతిపాదన ఆంధ్రా యూనివర్సిటీ పరిశీలనలో వున్నదని ఆయన శ్రీ సింగరాజు రామకృష్ణయ్యకు చెప్పారు.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మారిన్ యింజనీరింగ్ కాలేజి యెప్పుడు నెలకొల్పేది చెప్పుటము కష్టమన్నారు. రాష్ట్రములో యిప్పుడున్న సాంకేతిక విద్యా సంస్థలలో యీ కోరుకున్న ఏర్పాటుచేయుటకు తగినన్ని సౌకర్యాలు అందుబాటులో లేవన్నారాయన. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేవిధమైన ఎడ్యుకేషన్ రూల్స్ అమలు పరచుటకై యిప్పుడు ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో అమలు అవుతున్న సదాస్సు ఎడ్యుకేషన్ రూల్స్ హైద్రాబాదు ఎడ్యుకేషన్ బోర్డ్ పరిశీలించబడుచున్న వలయీ కార్యక్రమము త్వరలోనే పూర్తి కాగలదని విద్యామంత్రి మరో ప్రశ్నకు జవాబు చెప్పారు.

జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు స్వాధీనం చేసుకొన్న స్కూళ్ళ టీచర్ల పి. ఎఫ్. కు సంబంధించిన కేసులు పూర్తిగా పరిష్కారము కాలేదని వాటిలో కొన్ని యింకా అవరిష్కృతంగా నిలచి వున్నాయని పేర్కొంటూ దానికి గల కారణాలను వివరించారాయన.

సదాస్సులోని గవర్నమెంటు మెడికల్ స్టోర్స్ జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు పంపిన మందుల యిండెంట్లను వెంటనే గమనించటము లేదన్న విషయము యథార్థం కాదని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ శ్రీ గురువారెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాష్ట్రం నుంచి యెగుమతి అయ్యే యినుపరాయికి వచ్చే లాభాలలో రాష్ట్ర పరిశ్రమలకు వాటా యివ్వడానికి స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ అంగీకరించిందని అడు పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీ డి. వి. సుబ్బారావుకు తెలిపారు.

జాతీయ గ్రామీణ నీటి సరఫరా పథకము కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకాలోని 96 గ్రామాలలో అమలుపర్చ బడినదని దీని నిర్వహణకు యింతవరకు రూ. 15,045లక్షలు వెచ్చించబడ్డాయని రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి రామచంద్రయ్యకు చెప్పారు. నీటి సరఫరా పథకం జయప్రదంగా యీ గ్రామాలలో అమలు జరిగిందన్నారు ఆయన.

ఇండియాకు కాంగో అధ్యక్షుని సానుభూతి

న్యూఢిల్లీ, డిసెం 14

కాంగోలో భారత రాయబారికన అధికార నియామక వ్యవహారము కాంగో అధ్యక్షునకు సమర్పిస్తూ చేసిన ప్రసంగానికి సమాధానం ఇస్తూ కాంగో రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీకసావుబూ ఉదర్శాలు సాధించడంలోనూ, ఆసియా ఆఫ్రికా దేశాల ప్రజల దాస్య విముక్తి ఉద్యమంలోనూ భారత దేశం వహించిన పాత్రను గురించి ప్రశంసించి, కాంగో సమైక్యతకు, కాంగో ప్రజల స్థితి గతులకు మెరుగు పరచడానికి భారతదేశం ఎంతో సహాయం చేసిందని అన్నారు.

భారత్‌పై చైనా దురాక్రమణను గురించి ప్రస్తావించి శ్రీ కసావుబూ ఇప్పుడు భారత దేశం దయాదాక్షిణ్యాలు లేని శత్రువుల దురాక్రమణను ఎదుర్కొనవలసి వచ్చిందనీ, భారత దేశం తన ప్రాదేశిక సమగ్రతను పూర్తిగా శాశ్వతంగా కాపాడుకోవాలనీ తాము హృదయపూర్వకంగా కోరుకున్నామనీ హిమాలయ సానువులలో వీరోచిత పోరాటం జరుపుతున్న భారత సైనికులు కేవలం తమతమ మాతృభూమి సంరక్షణ కొరకే కాకుండా మొత్తం ప్రపంచం యొక్క శాంతి స్వాతంత్ర్యాల పరిరక్షణకయి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

భారత్‌పట్ల తన హృదయపూర్వక సానుభూతిని తెలియచేస్తూ ఆయన భారత కాంగో దేశాలమధ్య యిప్పుడున్న స్నేహ సంబంధాలు మున్ముందు మరింత దృఢపడగలవని అన్నారు.

భారత దేశంలో పర్యటించి ఉపన్యాసాలు ఇస్తున్న శ్రీ ఈశ్వర చంద్ర విద్యాసాగర్, హైద్రాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, సాంఘిక విద్యా విభాగంలో 1962 డిసెంబరు 15 వ తేదీన సా॥ 6 గంటలకు "రచన పరిణామం ప్రారంభం అయింది" అనే విషయంపై ఉపన్యసిస్తారు.

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

డిసెంబర్ 16 ఆదివారం

ఉ॥ 6-30 సుప్రభాత్, (విజయవాడ నుండి కిలే), 6-35 వార్తాక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి కిలే), 7-00 తె-వా, 7-15 వార్తా వివరణ, 7-20 సంగీతశకలం (విజయవాడ నుండి కిలే), 7-30 అమరవాణి, సంస్కృత కార్యక్రమము, (విజయవాడ నుండి కిలే), 7-45 తెలంగాణాబాయ్ ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్ న్యూస్, 8-35 సుబద్ధ సంగీతం, 7-45 పిల్లలకు పాటలు, 9-00 బచ్చోంకేలియే, 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, స్త్రీల కార్యక్రమము, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుకమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, పిల్లల కార్యక్రమము, 3-00 విజయవాడవారి 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగర వాణి, 7-00 తె-వా, 7-15 మెహఫిల్ షేర్: స్త్రీయకవిత(ఉర్దూ), 7-30 వాద్య బృందము, 8-00 చిత్రసీమ, 8-30 తెలంగాణాబాయ్: ఖయాల్ 8-55 నేటి అంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీనుండి కిలే), 9-45 సుగం సంగీత్: 10-00 తెలంగాణాబాయ్: ఖయాల్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-30 ఎస్. ఎస్. శ్రీ నివాసన్: వేణువు 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం డి. కె. పట్టమ్మాళ్, 2-30 హైద్రాబాదు ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా 7-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-50 హైదరాబాదు ఎ వలె, 9-15 రాగ లతాంగి - నాట ఉదాహరణాత్మక ప్రసంగం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 లాల్ గుడి జి. జయరామన్. వయొలిన్, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, తిరుప్పావై: ఎమ్. బాలమురళీకృష్ణ పద్మపది: ఎస్. గోపాలరత్నం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని: శ్యాగరాజ కృతులు, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం. 7-20 సంగీత శకలం 7-30 అమరవాణి, సంస్కృత కార్యక్రమము, 7-45 శ్యాగరాజకృతి సమాన్నాయం, చిలకలపూడి వెంకటేశ్వర శర్మ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, పిల్లల కార్యక్రమం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మల్లికార్జున్ మన్సూర్ 1-00 మేడూరి నరసింహారావు వీణ, 1-30 లలిత సంగీతం: 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 భగ్నహృదయ అంబ నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కళ్లలత - 8-00 బలిజపల్లి రామకృష్ణ శాస్త్రి, ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్: 8-55 నేటి అంశం, 9-00 ఆం-వా, 9-15 లలితసంగీతం: 9-30 (ఢిల్లీనుండి కిలే). 9-45 కె. ఎల్. సైగల్, 10-00 మేడూరి నరసింహారావు: వీణ 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాదుజిల్లా ముదుసూరు పట్టణంలోనూ ఇంకా రెండు ఇతర గ్రామాలలోనూ రూ. 8,00,000లు అంచనా వ్యయంతో 16 పారిశ్రామిక సర్వీసులకు, 800 ఇండ్లకు 198 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

కామారెడ్డి తాలూకా దోమకొండ తదితర గ్రామాలలో రూ. 3,48,150లు అంచనా వ్యయంతో 4 పారిశ్రామిక, 114 వ్యావసాయికసర్వీసులకూ, 250 ఇండ్లకు, 74 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

వరంగల్ జిల్లా జనగాం, జమండ్లపల్లి గ్రామాలలో 1 పారిశ్రామిక, 84 వ్యావసాయిక సర్వీసులకూ, 55 గృహాలకూ, 28 వీధిదీపాలకు రూ. 1,95,600లు అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

వరంగల్ తాలూకా కాశీకొండ, కొత్తపల్లి గ్రామాలలో 6 పారిశ్రామిక, 40 వ్యావసాయిక సర్వీసులకూ, 80 ఇండ్లకూ, 26 వీధిదీపాలకు రూ. 1,69,200లు అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

వరంగల్ తాలూకా తిమ్మాపూర్, కొండపర్తి గ్రామాలలో రు. 1,59,000లు అంచనా వ్యయంతో 5 పారిశ్రామిక 80 వ్యావసాయిక సర్వీసులకు, 180 ఇండ్లకు, 53 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

జనగామ తాలూకా తొర్రూరు ఇంకా నాలుగు ఇతర గ్రామాలలో 4 పారిశ్రామిక, 98 వ్యావసాయికసర్వీసులకూ, 108 ఇండ్లకూ, 59 వీధిదీపాలకు రు. 3,34,900లు అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

హైద్రాబాదు జిల్లా చింతపట్ల ఇంకా అయిదు ఇతర గ్రామాలలో 5 పారిశ్రామిక, 150 వ్యావసాయిక సర్వీసులకూ 225 ఇండ్లకూ, 10 వీధిదీపాలకూ విద్యుచ్ఛక్తి సరఫరా.

నేడు సాయంత్రం 6-00 గంటలకు

నిజాంకాలేజీ మైదానంలో

జాతీయ రక్షణనిధికై

గొప్ప సంగీత కచేరి



లతా మంగేష్కర్ & ఆశాభోంస్లే

ఉషా, మీనా, హృదయనాథ మంగేష్కర్‌లు పాడుతారు

మనోరంజక నృత్యాలు:- జీవన్ కళ
హావ్వము:- జానీ విస్కీ
ప్రధాన అతిథి:
జనరల్ శ్రీ నగేశ్
(ఆంధ్రప్రదేశ్ గవర్నర్)
ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకార శాఖల మంత్రి
శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.
సౌండ్ సిస్టమ్: మెసర్స్ సౌండ్ సిండికేట్
నిజాంబాద్ ప్రఖ్యాత ఫిలిం సౌండ్ రికార్డిస్ట్ మీనూ టాకీస్ పర్యవేక్షణలో

ప్రజల సౌకర్యార్థం టికెట్లు ఈ దిగువ కేంద్రాలలో అమ్ముతారు: 1. కాశీమహాల్ అలీస్, 2. న్యూ కాశీమహాల్ సబ్ పోస్టాఫీస్, 3. క్వాలిటీ హైదరాబాద్, 4. జాన్ అండ్ కో అలీస్, 5. మిహాకా బ్రదర్స్ క్యాంప్ స్ట్రీట్.

ప్రధాన బుకింగ్:- నిజాంకాలేజీ మైదానంలో ఉదయం 8 గంటల నుండి

కొద్ది టికెట్లు మాత్రమే ఉన్నవి నిరాశపొందకుండా తగినంతలేటు ముందుగా జాగ్రత్త పడండి.

డిసెంబర్ 9 కార్యక్రమానికై కొన్న టికెట్లు చెల్లవస్తాయి.

నిజామాబాద్‌లో ప్రథమ పర్యాయం

పకీలాభాను భూషాలి

యొక్క

గొప్ప ఖవాలీ కార్యక్రమం

రేపు (16-12-62)

రమేష్ టాకీస్- (నిజామాబాద్) లో జరుపబడును.

ప్రవేశరుసుము: రు. 10/- రు. 5/-
విరాళ మిచ్చినవారికి: రు. 15/-
ఉచిత ప్రవేశములు లేవు.

నేటి రాత్రి — నేటి రాత్రి

అత్యద్భుత ఆకర్షణీయ నృత్యములు, భక్తిరస ప్రధానమైన పాటలతో ప్రేక్షకుల తన్మయులనుచేయు గాథాచిత్రం

టి. కె. ఫిల్మ్స్ వారి:

* శివపార్వతి *

తా: త్రిలోక్‌కపూర్, రాగిణి వందన, ఉల్ హాస్, జీనత్,
సంగీతం: దర్శకత్వం: యస్. యస్. త్రిపాఠి.

నౌరంగ్- (ఎయిర్ కండిషన్డ్) హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

Edited printed and published by N. Nirotham Reddy M A. for the golkonda publication Ltd at golkonda printing press Hyderabad (A.P)